





RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 243 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 24-12-2025 పేజీలు-8 | వెల: రూ. 5.00


# అక్రమవసలదారులకు ట్రంప్ గాలం

- స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా
- ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు మాత్రమే
- విమాన ప్రయాణం కూడా ఉచితమే



వాషింగ్టన్, -
అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వారికి గతంలో ప్రకటించిన ఓ ఆఫర్‌ను భారీగా పెంచింది. అమెరికా వీడేందుకు అంగీకరించిన వారికి ఇస్తామన్న స్టైఫండ్‌ను మూడు వేల డాలర్లకు పెంచినట్లు పేర్కొంది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని తెలిపింది. ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు

-మిగతా 2లో


# ఢిల్లీలో హై టెన్షన్

- బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ఖండిస్తూ విహెచ్‌పి నిరసన
- వీహెచ్‌పీతో పాటు పలు హిందూ సంస్థలు ఈ నిరసనలో ఆందోళన
- దీపు చంద్ర దాస్ హత్యపై న్యాయం చేయాలని డిమాండ్
- భారీగా పోలీసుల మోహరింపు



న్యూఢిల్లీ,
బంగాలో అల్లర్లు, హిందువలుపై ఊచకోతలకు నిరసనగా విహెచ్‌పి ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద మంగళవారం నాడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున బంగ్లా హైకమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఢిల్లీ పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రదర్శకులు బారికేడ్లను

-మిగతా 2లో



# కాంగ్రెస్ పీఎం అభ్యర్థిగా ప్రియాంక..?

- ఈ మధ్య ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు తమ అభిప్రాయాలు వ్యక్తం
- చాలా చోట్ల నుంచి ఇలాంటి డిమాండ్లు
- రాబర్ట్ వాద్రా ఏమన్నారంటే..!

న్యూఢిల్లీ,
కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధానమంత్రి అభ్యర్థి ని ఎన్నుకోవాలని ఈ మధ్య ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. అయితే ఈ వ్యాఖ్యలపై ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రా స్పందించారు.పార్టీ కార్యకర్తలంతా తమ సతీమణి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని, చాలా చోట్ల నుంచి ఇలాంటి డిమాండ్లు వస్తూనే ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో ప్రియాంక ముందడుగు వేయాలని, నేను కూడా రాజకీయాల్లోకి రావాలని చాలామంది కోరుకుంటున్నారని చెప్పారు. కానీ ప్రస్తుతం ప్రియాంక దృష్టి అంతా ప్రజా సమస్యలపైనే ఉందని అన్నారు.కాగా ప్రియాంకా గాంధీని ప్రధాని అభ్యర్థిగా ఎన్నుకుంటే ఆమె తన నాన్నమ్మ ఇందిరాగాంధీలా ప్రజాదరణ పొందుతారని తాజా ఎంపీ ఇమ్రాన్ మసూద్ అభిప్రాయపడ్డారు. శత్రుదేశాలకు ఆమె తగిన బుద్ధి చెబుతారన్నారు. రాహుల్‌గాంధీ గురించి మీడియా ప్రశ్నించగా.. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ కలిసి పని చేస్తారని చెప్పుకొచ్చారు.

## తెలంగాణకు స్పష్టమైన విజన్

# తెలంగాణ రైజింగ్

**క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు**

- అన్ని శాఖలకు సంబంధించి పాలసీ
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు



హైదరాబాద్,-
ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను

TELANGANA RISING

-మిగతా 2లో



## కేసీఆర్ ధోరణి

# మార్చుకో

- తోలు వలుస్తామంటే ఎవ్వరు భయపడరు
- అలాంటి వారికి ప్రజలే బుద్ది చెబుతారు
- ఘాటుగా స్పందించిన డిప్యూటి సీఎం భట్టి

ఖమ్మం,
తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి

-మిగతా 2లో

## సేవలు ఘనం...

# సాకర్యాలు శూన్యం...





- వ్యవసాయ శాఖ లో కీలక విధులు నిర్వహిస్తున్న ఏఈఓలు.
- విత్తనం నుండి విత్తనం వరకు అన్నీ తామై రైతులకు సేవలు
- క్షేత్ర స్థాయిలో సహాయకులు లేక పనుల భారంతో కుదేలు.
- బడ్జెట్ లేమితో ఏఈఓ లకు గుదిబండగా మారిన రైతు వేదికలు.

**హైదరాబాద్, డిసెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతు విత్తనం నాటినది మొదలు పంట కోత కోసి మార్కెటింగ్ చేసే వరకు ఉన్న అన్ని పనులను చక్కదిద్దే వ్యవసాయ విస్తరణ అధికారుల పరిస్థితి వ్యవసాయ శాఖలో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది. తమ అద్భుతమైన పనితనంతో రైతుల ప్రేమానురాగాలను సంపాదించుకోవడంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ పలు ప్రతిష్టాత్మక పథకాలను పకడ్బందీగా అమలుపరిచి ప్రభుత్వ ప్రశంసలను సైతం పొందిన వీరు క్షేత్రస్థాయిలో తమకు పనులలో సహకరించే గ్రామ సహాయకులు లేక ఒంటరిగానే 3 నుండి 5 గ్రామాలలో తమ రోజు వారీ కార్యకలాపాలను నెరవేరుస్తూ తీవ్రమైన పని ఒత్తిడితో సతమతమవుతున్నారు.

**సమస్యల సుడి గుండంలో రైతు వేదికలు:**
రైతులంతా ఒకచోట చేరి వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన శాస్త్ర సాంకేతిక విషయాలను చర్చించుకుని రైతులు అభ్యుదయ సాగు బాట పట్టాలనే సదుద్దేశంతో ప్రభుత్వం సుమారుగా 570 కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా 2,604 రైతు వేదికలను నిర్మించింది. నిత్యం వివిధ పనుల నిమిత్తం వ్యవసాయ విస్తరణ అధికారుల కోసం రైతు వేదికలకు వచ్చే జనం తాకిడి ఎక్కువగా ఉండటం, వీటి యాజమాన్యం కొరకు ప్రభుత్వం అటెండర్లను నియమించక పోవడం, నిర్వహణ బడ్జెట్ సైతం రిలీజ్ చేయకపోవడంతో ఏఈఓ లకు ఈ రైతు వేదికల యాజమాన్య బాధ్యతలు తలకు మించిన భారంగా మారింది.

-మిగతా 2లో

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

- నేటి నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు
- పబ్‌లు, హోటళ్లలో వేడుకలకు డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి
- మద్యం తాగా డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా 6 నెలల జైలు శిక్ష
- పార్టీలకు వెళ్లేవారు డెసిగ్నేటెడ్ డ్రైవర్ లేదా క్యాబ్ వినియోగించాలని విజ్ఞప్తి
- శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్‌లు సీజ్ చేస్తామని హెచ్చరిక
- అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జనార్



హైదరాబాద్,
:నూతన సంవత్సరం సందర్భంగా భాగ్యనగరంలో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

-మిగతా 2లో



# అస్సాంలో చెలరేగిన హింస..

- ఇద్దరి మృతి.. 34 మందికి గాయాలు

గువాహటి,
అస్సాంలోని పశ్చిక కర్బీ ఆంగ్లాంగ్‌లో కర్బీ గిరిజనుల ఆధ్వర్యంలో మంగళవారం కూడా హింస కొనసాగింది. కొన్ని అల్లరి మూకలు గువాహటికి 190 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖెరోనీలో షాపులను, వాహనాలను దగ్ధం చేయడమే కాక, పోలీసులపై రాళ్లు, బాంబులు, బాణాలతో దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇద్దరు మృతి చెందగా, ఒక ఐపీఎస్ అధికారి సహా 34 మంది పోలీసులు గాయపడ్డారు.అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేశారు. రెండు వర్గాల ప్రభుత్వ భూముల నుంచి బయటి వ్యక్తులను ఖాళీ చేయించాలనే డిమాండ్‌పై కర్బీ గిరిజనులు చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది.

# కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన

- చెక్‌డ్యామ్‌లను కూల్చేస్తున్న ఇసుక మాఫియా
- ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం
- మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



హైదరాబాద్,
తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు.

-మిగతా 2లో

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

మొదటి తరువాయి

విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు



సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

మొదటి తరువాయి

ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ఎ÷-లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10



వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, వీలింగ్, రేసింగ్‌లపై జీరో టాలరెన్స్ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలకు వెళ్లేవారు డెసిగ్నేటెడ్ డ్రైవర్ లేదా క్యాబ్ వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. పబ్‌లు, హోటళ్లలో వేడుకలకు డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు సీపీ సజ్జనార్. శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యాజమాన్యాలదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతకు 15 షీ టీమ్స్ మఫ్టీలో నిఘా ఉంటాయని వివరించారు. 2026 వేడుకలు తీపి జ్ఞాపకాలుగా మిగలాలని సీపీ సజ్జనార్ సూచించారు.

# కేసీఆర్ ధోరణి మార్చుకో

మొదటి తరువాయి

భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు.




ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# సేవలు ఘనం... సౌకర్యాలు శూన్యం...

మొదటి తరువాయి

గత ప్రభుత్వం వీటి యాజమాన్యం కొరకు నెలకు రూ.9000 చొప్పున మెయింటెనెన్స్ బడ్జెట్ రిలీజ్ చేస్తామని గొప్పగా ప్రకటించి కేవలం ఐదు నెలలకు సంబంధించిన ఫండ్స్ మాత్రమే రిలీజ్ చేయడంతో గత 36 నెలలుగా ఫండ్స్ లేక ఏఈఓ లే తమ సొంత నిధులను వెచ్చించి రైతు వేదికల నిర్వహణ చేపడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. 2023 తర్వాత ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సైతం ఒక్కో రైతు వేదికలో సుమారు రూ. 3.50 లక్షలు వెచ్చించి రైతు నేస్తం వీసి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ ఈ అవగాహన కార్యక్రమాల నిర్వహణలో ఏఈఓ లకు సహాయకులుగా పనిచేయడానికి అటెండర్లు కానీ, సహాయకులు కానీ లేకపోవడంతో రైతు నేస్తం కార్యక్రమానికి వచ్చే రైతులకు కుర్చీలు వేయడం, హాలు శుభ్రం చేయించడం, కనీస త్రాగు నీటి వసతి కల్పించడం కొరకు ఏఈవోలు నానా ఇబ్బందులు పడుతున్నట్లుగా పలువురు ఏఈవోలు వాపోతున్నారు.




**సహాయకులు లేక సతమతం...**

వ్యవసాయ శాఖలో భూసార పరీక్షలు మొదలు సబ్సిడీ విత్తనాలు మరియు ఎరువుల పంపిణీ, పంట నమోదు, రైతు భరోసా, రైతు భీమా, పీఎం కిసాన్, పంట అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర 49 రకాల పనుల భారాన్ని ఏఈవో లు ఒంటరిగా తమ భుజాలపై మోస్తున్నారు. వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన క్షేత్రస్థాయి విచారణ, లబ్ధిదారుల ఎంపిక, ధృవ పత్రాల పరిశీలన, జిరాక్స్ పేపర్ల సేకరణ సంబంధిత పనులలో గ్రామ స్థాయిలో ఉండి వీరికి సహాయకులుగా పనిచేసే సహాయ సిబ్బంది లేకపోవడంతో అన్నీ తామై తీవ్రమైన పని ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్నారు. ఉదాహరణకు చూసుకుంటే ఇదే నెలలో గ్రామపంచాయతీ ఎన్నికల విధుల కారణంగా ఏఈఓ లు ఒక వారం రోజుల పాటు రైతు వేదికలకు దూరంగా ఉండటంతో రాష్ట్రం లో వరి, పత్తి అమ్మకాల విషయం లో రైతులు తీవ్ర ఇబ్బందులను చవిచూడాల్సి వచ్చింది. ఈ వారం రోజుల వ్యవధిలో ఏఈఓ ల గైర్హాజరు సందర్భంలో రైతుల బాధలను పట్టించుకునే నాథుడే లేని గడ్డు పరిస్థితి రైతులకు ఎదురైంది. భారత వ్యవసాయ పరిశోధన మండలి మార్గదర్శకాల ప్రకారం ప్రతి 1000 నుండి 1500 మంది రైతులకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి ఉండాల్సి ఉండగా ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 2500 నుండి 5000 మంది రైతులకు ఒక ఏఈఓ మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ప్రతిపాదించిన ప్రకారం రాష్ట్రంలో ప్రతి 1000 ఎకరాలకు ఒకరి చొప్పున ఆదర్శ రైతుల నియామకం జరిగినా తమకు క్షేత్రస్థాయిలో సహాయకుల బెంగ తీరుతుందని వ్యవసాయ విస్తరణ అధికారులు ఆకాంక్షిస్తున్నారు.

# అక్రమవసలదారులకు ట్రంప్ గాలం



మొదటి తరువాయి

మాత్రమేనని సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేసింది.డీహెచ్ఎస్ ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి 19లక్షల మంది అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడిపోయారని సమాచారం. వీరిలో కొన్ని వేల మంది సీబీపీ హోమ్ యాప్‌ను వినియోగించు కున్నట్లు తెలిసింది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తొలి ఆరు నెలల్లోనే 1.5లక్షల మందిని బహిష్కరించగా.. దాదాపు 13వేల మంది స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. అయితే, ఈ గణాంకాలకు సంబంధించి అధికారిక సమాచారం వెలువడలేదు. అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వందలాది మందిని అరెస్టు చేస్తోంది. అనంతరం వారిని నిర్బంధ కేంద్రాలకు తరలిస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛందంగా అమెరికా వీడాలనుకునే వారికి ప్రోత్సాహకంగా వెయ్యి డాలర్లు ఇస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ఏడాది మేలో ప్రకటించింది. ఇందుకోసం కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది. అటువంటి వారిని నిర్బంధించాల్సిన అవసరం లేకుండా చూస్తామని, బలవంతంగా స్వదేశానికి తరలించాల్సిన జాబితా నుంచి తొలగిస్తామని పేర్కొంది. అంతేకాదు వారిపై విధించిన జరిమానాలపైనా మినహాయింపు ఇస్తామని చెప్పింది. ప్రభుత్వం అందిస్తోన్న ఈ ప్రత్యేక ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోని అక్రమ వలసదారులకు అరెస్టు, బహిష్కరణ మాత్రమే మార్గమని డీహెచ్ఎస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు అటువంటి వారికి అమెరికాకు మళ్లీ తిరిగి వచ్చే అవకాశమే ఉండదని స్పష్టం చేస్తున్నారు.

# ఢిల్లీలో హై టెన్షన్



మొదటి తరువాయి

నెట్టుకుని లోపలకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఢాకాలో జరిగిన ఘటనను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీహెచ్‌పీతో పాటు పలు హిందూ సంస్థలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నాయి. బంగ్లాదేశ్‌లోని మయమన్ సింగ్ జిల్లాలో గత వారం దీపు చంద్ర దాస్ అనే 25 ఏళ్ల హిందూ యువకుడిని దుండగులు గతవారంలో దారుణంగా కొట్టిచంపారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై పడేసి నిప్పుపెట్టారు. ఈ ఘటనపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ దేశాలు సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించాయి. దీపు చంద్రదాస్ దారుణ హత్యతో ప్రమేయమున్న 12 మందిని బంగ్లా పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంగ్లాదేశ్‌లో గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగడానికి దారితీసిన విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన షరీఫ్ ఒస్మాన్ హాదీపై గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల కాల్పులు జరపడం, సింగపూర్‌లో చికిత్స పొందుతూ అతను కన్నుమూయడంతో దేశ వ్యాప్తంగా హింసాకాండ చెలరేగింది. దీనికి కొనసాగింపుగా నేషనల్ సిటిజన్ పార్టీ యువనేత మొతలేబ్ సిక్దార్‌పై సోమవారంనాడు గుర్తుతెలియని సాయుధుడు కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో అతని తల ఎడమ వైపు తూటా దూసుకెళ్లింది. ప్రస్తుతం ఆసుపత్రిలో సిక్దార్ చికిత్స పొందుతున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

# కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన


ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మొత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. డ్రిల్లింగ్ మెషీన్లతో హోల్స్ చేసి, జెలటిన్ స్టిక్స్ పెట్టి పేల్చారని ఆయన సాక్ష్యాలతో సహా నిరూపించారని అన్నారు.ఇసుకను దోచుకోవడానికి అడ్డుగా ఉన్నాయని, కోట్ల రూపాయల ప్రజా ధనంతో కట్టిన చెక్ డ్యామ్‌లను డైనమైట్లు పెట్టి పేల్చేస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వమా లేక గ్యాంగ్ స్టర్ల అడ్డాయా అని నిలదీశారు. భూగర్భ జలాలు పెరగాలని మేం చెక్ డ్యామ్‌లు కడితే.. వాటిని కూల్చివేసి రైతుల పొలాలను ఎడారిగా మారుస్తున్నారని మండిపడ్డారు. మీ ఇసుక కాంట్రాక్టర్ల లాభాల కోసం తెలంగాణ రైతాంగం బలి కావాలా అని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కూలిపోయాయని కట్టుకథలు అల్లిన కాంగ్రెస్ మంత్రులకు రాజేంద్ర సింగ్ రిపోర్ట్ చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు మీ సమాధానం ఏంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ, ఉన్న ఆస్తులను కూల్చడంలో మీరు సిద్ధహస్తులని విమర్శించారు. తెలంగాణ ఆస్తులపై బాంబులు వేస్తున్న మాఫియా వెనుక ఉన్న అసలు దొంగలను బయటపెట్టండని డిమాండ్ చేశారు. రాజేంద్ర సింగ్ డిమాండ్ చేసినట్లు పీపుల్స్ ఎంక్వైరీ కమిషన్ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బాంబుల సెగ మీ కుర్చీ దాకా రావడం ఖాయమని హెచ్చరించారు.

# బైపాస్‌లో స్టాపర్ల ఏర్పాటు కోరిన బీజేపీ నాయకులు




**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బొమ్మకల్ డివిజన్ బైపాస్ రోడ్డులో తరచూ జరిగే ప్రమాదాలను నివారించేందుకు స్టాపర్లను ఏర్పాటు చేయాలని, గన్నేరు చెట్లను తొలగించాలని బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. బైపాస్ రోడ్డులోని ఎక్స్ రోడ్డు వద్ద గన్నేరు చెట్లు గుబురుగా పెరగడం వల్ల వాహనాలు, ప్రయాణికులు ఒకరిని ఒకరు గమనించలేక ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఇప్పటి వరకు అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లారీ అసోసియేషన్ వద్ద బైపాస్ చౌరస్తా, బొమ్మకల్ స్టేజి, గుంటూరుపల్లి స్టేజి, చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ వంటి ప్రదేశాల్లో స్టాపర్లను ఏర్పాటు చేయాలని, చెట్లను తొలగించాలని వారు కోరారు. విద్యుత్ స్తంభాలు సరిగా పనిచేయకపోవడం, చెట్ల కొమ్మలు వీధి దీపాలకు అడ్డుపడటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వాహనదారులు అధిక వేగంతో నడపడం, ఇరుకైన రోడ్లలో ఓవర్‌టేక్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, స్పీడ్ బేకర్లు ఏర్పాటు చేసి అతి వేగాన్ని అరికట్టాలని వారు సూచించారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రైల్వే బోర్డు సభ్యుడు పాశం తిరుపతి, దళిత మోర్చా జిల్లా నాయకులు గాలిపెల్లి నారాయణ, పెద్ది లక్ష్మణ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతిలోకి ఉద్యమకారుడి చేరిక




**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు బండ రమేష్ తెలంగాణ జాగృతిలో చేరారు. కరీంనగర్‌లోని జాగృతి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం తరువాత బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని, పది సంవత్సరాల పాలనలో వారికి న్యాయం జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు, పెన్షన్, కేసుల ఎత్తివేత, గుర్తింపు కార్డులు, గౌరవభృతి, ఇంటి స్థలాలు ఇవ్వాలని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటికీ అవి అమలు కాలేదని అన్నారు. కవిత నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు జాగృతి పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు అవసరం




**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని, ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని, పాఠశాల బస్సులపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ అతికించాలని ఆదేశించారు. జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, విద్యార్థులకు పోటీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తిమ్మాపూర్‌లోని సారథి ట్రాఫిక్ అవగాహన పార్కును విద్యార్థులు సందర్శించేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ల వివరాలు వెల్లడించారు. కరీంనగర్–జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు ఎక్కువగా ఉండటం వల్ల రాత్రి వేళల్లో దారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాలకు గ్రీజర్ల పంపిణీ



**పెద్దపల్లి, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయానికి 17 గ్రీజర్లు, భూపతిపూర్ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయానికి 23 గ్రీజర్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తన సొంత ఖర్చుతో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చలికాలంలో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గ్రీజర్లను పంపిణీ చేశానని తెలిపారు. విద్యాలయాల్లో కరెంటు, ప్లంబర్ పనులకు కూడా సొంతంగా నిధులు వెచ్చించానని, మొత్తం రూ.8 లక్షల మేర ఖర్చు చేసినట్టు వెల్లడించారు. భూపతిపూర్ విద్యాలయంలో ఫ్యాన్లు, వంట సామాగ్రి కొనుగోలుకు కూడా వెంటనే నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని, ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు వెచ్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై తీవ్ర హెచ్చరిక

-మారం జగదీశ్వర్



**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాకు వచ్చిన రాష్ట్ర జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ను జిల్లా జేఏసీ నాయకులు కలిసి డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు–ఓపీఎస్ పునరుద్ధరణ వంటి సమస్యలను విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ, గతంలో ఉద్యోగుల కోసం రూ.4,000 కోట్లు ఇప్పించామని, త్వరలోనే మరో రూ.700 కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సరెండర్ లీవ్ చెల్లింపులకూ చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రస్తుతం పెండింగ్ బిల్లులు నెలకు రూ.700 కోట్లు పెరుగుతున్నందున, వాటిని నియంత్రించేందుకు నెలకు కనీసం రూ.1,500 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించినట్టు వెల్లడించారు. హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా కసరత్తు చేస్తోందని, వచ్చే వారం జరగనున్న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో స్పష్టమైన ప్రకటన వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా జేఏసీ నాయకులు ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మానసిక వేదనకు గురవుతున్నారని, అప్పులు తీర్చలేక, పిల్లల పెళ్లిళ్లు చేయలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జగదీశ్వర్, సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. "ప్రభుత్వం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు, ఉద్యమాలు మాకు కొత్తకాదు" అని గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, పీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాగి శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, పీఆర్‌టీయూ నాయకులు కరుణాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, గోనె శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, శ్యాం కుమార్, విద్యాసాగర్, దివాకర్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతులను సన్మానించిన రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్



**కొత్తపల్లి, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో కొత్తపెల్లి హవేలీలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతులు కోదాటి శంకర్, అంచమల్లారెడ్డి, కలకొండ నరసింహారెడ్డి, సుద్దాల రమేష్, పెద్ది సురేష్, చిట్యాల శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, సభ్యుడు గుండేటి రామచంద్రం పాల్గొన్నారు. రైతుల కృషి, సేవలను గుర్తించి సన్మానం చేయడం ద్వారా వారికి గౌరవం కల్పించామని నిర్వాహకులు తెలిపారు.

# అనాధ పిల్లలకు ఆర్థిక సాయం చేసిన లష్కర్ గూడ సర్పంచ్

**అబ్దుల్లాపూర్ మెట్టు,
డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని లష్కర్ గూడ గ్రామ సర్పంచ్ అల్లే ఐలయ్య యాదవ్ అనాధ పిల్లలకు ఆర్థిక సాయం అందించారు. ఈరోజు తన కార్యాలయంలో వికలాంగులు ఏర్పాటు చేసిన అనాధాశ్రయానికి 2000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ కరిముల రాజు, గుండె నరసింహ, సుర్వి రాజు గౌడ్, మాజీ వార్డు సభ్యుడు మునుకుంట్ల శ్రీధర్ గౌడ్, గుండె సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయం గూడు చెదిరి భక్తుల ఆవేదన





**అంతర్గాం, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గోదావరి ఒడ్డున గౌతమేశ్వర శివలింగం ప్రతిష్టించబడిన పవిత్ర స్థలం ప్రస్తుతం అధ్వాన్నంగా మారింది. ఒకప్పుడు మునీశ్వరులు తపస్సు చేసిన ఈ ప్రాంతం, గోదావరి పుష్కరాల సమయంలో భక్తులు తప్పనిసరిగా దర్శించుకునే స్థలంగా నిలిచింది. కొంతకాలం క్రితం ఓ భక్తుడు స్వంత ఖర్చుతో రేకులతో మండపాన్ని నిర్మించి భక్తులకు సౌకర్యం కల్పించాడు. అయితే మూడు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదలతో మండపం పూర్తిగా మునిగిపోయి, రేకులు చిన్నాభిన్నం అయ్యాయి. అప్పటి నుండి ఈ గూడు పాడైపోయి ఎవరూ పట్టించుకోవడం లేదని పూజారి నరసింహాచార్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజూ భక్తులతో కిటకిటలాడే ఈ ప్రాంతం వరదలతో తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇంకో నెల రోజుల్లో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానుండడంతో, శాశ్వత పరిష్కారంగా సిమెంటు పిల్లర్లతో స్లాబ్ నిర్మాణం చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. గూడు చెదిరే, గుండె చెరువాయే శివ శివా అంటూ భక్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## ఫూలే -సాహు -అంబేద్కర్ వార్షిక మహోత్సవం విజయవంతం చేయాలని పిలుపు



**ఎన్టీపీసీ, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

సామాజిక మార్పు, సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు ఫూలే, రాజర్షి షాహు మహారాజ్, డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఫూలే -సాహు -అంబేద్కర్ వార్షిక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న పిలుపునిచ్చారు. డిసెంబర్ 24, 25 తేదీల్లో సిరొంచా పట్టణంలో జరగనున్న ఈ మహోత్సవం సామాజిక మార్పు దినోత్సవం సందర్భంగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. మహనీయుల బోధనలు, సామాజిక న్యాయం, రైతు–కార్మిక బహుజన సమస్యలపై చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలో భాగమని వివరించారు. ఫూలే సాహు అంబేద్కర్ చూపిన మార్గం నేటి సమాజానికి మరింత అవసరమైందని, ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, అసమానతలు, వివక్షపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని మల్లన్న పేర్కొన్నారు. ఈ మహోత్సవం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే వేదికగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మల్లన్న విజ్ఞప్తి చేశారు.

## భారత రత్న పి.వి. నర్సింహారావు జన్మదినం సందర్భంగా స్మరణ



**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

భారత రత్న స్వర్గీయ పి.వి. నర్సింహారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకున్నారు. 1991 జూన్ 28న కరీంనగర్ వైశ్య భవన్‌లో ఆయనకు తొలిసారి జన్మదిన వేడుకలు నిర్వహించారని, ఆ వేడుకలో పార్లమెంట్ సభ్యుడు జె. చొక్కారావు, ఎమ్మెల్యే జగపతి రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారని ఉప్పల రామేశం గుర్తుచేశారు.ఆ వేడుకలో 35 సంస్థల ప్రతినిధులు, 90 మంది అభిమానులు సంతకాలతో మూడు పేజీల జన్మదిన శుభాకాంక్షలను ఫ్యాక్స్ ద్వారా న్యూఢిల్లీ ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపగా, పీఎంఓ స్పందించిందని తెలిపారు. అనంతరం 1991 జూన్ 30న పి.వి. నర్సింహారావు పెద్దపల్లి–కరీంనగర్ రైల్వే లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పుడు ప్రత్యేక ఆహ్వానం అందుకున్నానని ఆయన పేర్కొన్నారు.2015లో హైదరాబాద్‌లోని దక్షిణ భారత హిందీ ప్రచార సభలో ఆయన తైలవర్ణ చిత్రపటాన్ని ఏర్పాటు చేశామని, పి.వి.కు భారత రత్న ఇవ్వాలని ఎన్నోసార్లు కోరినట్టు తెలిపారు. హిందీ సభ ప్రాంగణంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.పి.వి. నర్సింహారావు దేశానికి ఆర్థిక సంస్కరణలు, అయోధ్య సమస్య పరిష్కారం, కరెన్సీ నోట్లపై గాంధీ చిత్రాన్ని అమలు చేయడం వంటి అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని ఉప్పల రామేశం స్మరించారు.

# ఎల్కలపల్లి, గుంటూరుపల్లి నూతన పాలకవర్గ సభ్యుల సన్మానం



**పాలకుర్తి, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎల్కలపల్లి, గుంటూరుపల్లి గ్రామాల నూతన పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ఈ కార్యక్రమంలో పాల్గొని సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇదే పాఠశాలలో చదువుకున్న వారు నేడు ప్రజల మద్దతుతో సర్పంచ్‌లుగా ఎన్నిక కావడం విద్యా శక్తి, ప్రజాస్వామ్య విజయానికి ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను బలోపేతం చేస్తే సహజంగానే నాయకత్వం అభివృద్ధి చెందుతుందని ఆమె స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, గ్రామ పంచాయతీలకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సంస్కరణలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎల్కలపల్లి, గుంటూరుపల్లి గ్రామాల అభివృద్ధికి నూతన పాలకవర్గం ప్రజలతో కలిసి పని చేస్తూ గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని వామపక్ష పార్టీల డిమాండ్




**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని అమలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మంగళవారం గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద తట్టలు, పారలు చేతబూని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోగిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకుడు జిందం ప్రసాద్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ పేరు తొలగించి “వికసిత్ భారత్ జి రామ్ జి” పేరుతో కొత్త చట్టం తీసుకురావడం పేదల నడ్డి విరిచే కుట్ర అని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కూలీలకు జీవనాధారం కాగా, కొత్త చట్టం వల్ల పనులు లేకుండా పస్తులు పడే పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాత చట్టంలో గ్రామ సభలకు పనులు నిర్ణయించే అధికారం ఉండగా, కొత్త చట్టంలో కేంద్రం ఇష్టానుసారం పనులు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా, గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇస్తే, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇస్తూ రాష్ట్రాలపై అదనపు భారం మోపుతున్నారని పేర్కొన్నారు.2004లో యూపీఏ ప్రభుత్వం వామపక్ష పార్టీల ఒత్తిడితో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని, బీజేపీ అప్పట్లోనే దీనిని వ్యతిరేకించిందని గుర్తుచేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు గుడి కందుల సత్యం, గిట్ల ముకుంద రెడ్డి, పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, సత్యారావు, రాజశేఖర్, మల్లేశం రాజేశం, అజయ్ గజ్జల శ్రీకాంత్, జి. తిరుపతి నాయక్, గామినేని సత్యం, బాకం అంజయ్య, చెంచల మురళి, పుల్లెల మల్లయ్య, రాయి కంటి శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వినయ్, శ్రీనివాస్, రాకేష్, సాయికుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్లపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి

**-ఎగ్గోజు సుదర్శనా చారి ఆవేదన**



**హుస్నాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పెంటర్ చేతివృత్తి పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ సంఘం సిద్ధిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎగ్గోజు సుదర్శనా చారి ఆవేదన వ్యక్తం చేశారు.రెడీమేడ్ తలుపులు, కిటికీలు, గుమ్మాలు మార్కెట్‌లో విస్తృతంగా అమ్ముడవుతున్నాయని, అటవీ శాఖ ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వాటిని ప్రోత్సహించడం వల్ల స్థానిక కార్పెంటర్ల ఉపాధి దెబ్బతింటోందని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలైన యూపీ, రాజస్థాన్ ప్రాంతాల నుండి వచ్చిన వారికి బిల్డర్లు అవకాశాలు కల్పిస్తుండగా, స్థానిక కార్మికులు నిర్లక్ష్యం పాలవుతున్నారని పేర్కొన్నారు.జిల్లా, మండల స్థాయిలో ఉన్న ప్లైవుడ్ షాపులు, సామీల్, టింబర్ డిపోలు కలపను మాత్రమే అమ్మకుండా రెడీమేడ్ వస్తువులను తయారు చేసి కస్టమర్ ఇంటికి వెళ్లి ఫిట్టింగ్ చేస్తుండటంతో గ్రామీణ కార్పెంటర్ల జీవనోపాధి కష్టాల్లో పడుతోందని ఆయన తెలిపారు. కార్పెంటర్ల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, ఎన్నికలలో ప్రకటించినట్లుగా 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని, ఆరోగ్యశ్రీలో వైద్య సదుపాయాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వంగోజు భాస్కరా చారి, దేవోజు రాజమౌళి చారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత




**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ రూరల్ మండలంలో పోలీసులు ఉదయం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన జమ్మిశెట్టి రాజేష్ తండ్రి భీమేష్ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా పట్టుకున్నారు.నిందితుడిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసి తదుపరి చర్యల కోసం కోర్టుకు పంపించారు. ఇదే సమయంలో నిన్న అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన ఎలవేని సంతోష్, ఎల్లపెల్లి ప్రశాంత్‌లను తహసీల్దార్ ఎదుట ప్రవేశపెట్టి లక్ష రూపాయల బైండోవర్ చేశారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్‌ను పార్ట్ టైమ్ అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ఇండియన్ కామర్స్ అసోసియేషన్ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు విశేష ప్రాధాన్యత ఇస్తుందని, అలాంటి అసోసియేషన్‌కు జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్ట్ టైమ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పరశురాములు, జాయింట్ సెక్రటరీ నరసింహాచారి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఘన నివాళులు




**రామగుండం, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా రామగుండం క్యాంపు కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ, పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహనీయుడని, బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప రాజనీతిజ్ఞుడిగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసిన తెలుగువారు కావడం గర్వకారణమని పేర్కొన్నారు. పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**హుస్నాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీవీ జ్ఞానభూమిలో ఘన నివాళులర్పణ జరిగింది. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ పీవీ ఘాట్ వద్ద రెండు నిమిషాల శ్రద్ధాంజలి ఘటించి పువ్వులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ప్రాంత వ్యక్తి ప్రధానమంత్రి కావడం గర్వకారణమని, పీవీ ఆర్థిక సంస్కరణల పితామహుడని కొనియాడారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని తమ సంస్థ రాష్ట్రపతికి లేఖ ద్వారా విన్నపం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, పీవీ స్వగ్రామం వంగరలో ఆయన చరిత్రను భావితరాలకు అందించేందుకు మ్యూజియం, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ నివాళుల కార్యక్రమంలో పీవీ కుటుంబీకులు, పీవీ మదన్ మోహన్ రావు, పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నాగుల శ్రీనివాస్ యాదవ్, నాగేశ్వరరావు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**పాలకుర్తి, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు జరిగింది. రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వీధి నాటకాలు, జానపద గీతాలు, మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు బ్యాంకు పథకాలు, బీమా యోజనల వివరాలు తెలియజేశారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, సురక్ష బీమా, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి, ఎన్పీఎస్ వాత్సల్య, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాలతో పాటు సైబర్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటిపి ఎవరికి చెప్పకూడదని, డిజిటల్ అరెస్టులు నమ్మకూడదని, అనుమానాస్పద యాప్‌లు డౌన్‌లోడ్ చేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించాలన్న తపస్ డిమాండ్



**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: జిల్లాలో ఇటీవల మూడు విడతలుగా జరిగిన 2వ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలను ఉపాధ్యాయులు అత్యంత శ్రమతో విజయవంతంగా నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందినప్పటికీ, 713 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం శోచనీయమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నోటీసులు పొందిన వారిలో మూడు విడతల డ్యూటీలు చేసిన వారు, రెండు మండలాల్లో డ్యూటీ కేటాయించబడి ఒక మండలంలో మాత్రమే పనిచేసిన వారు, ఆర్‌వోగా డ్యూటీ వచ్చి పి.ఓ., ఓపి.ఓ.లుగా మార్చబడిన వారు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో విధులు నిర్వహించిన వారు, అనారోగ్య కారణంగా మినహాయింపు పొందిన వారు, డ్యూటీ సమాచారం అందని వారు ఉన్నారని తపస్ నాయకులు వివరించారు. వారి వివరణలను సానుకూలంగా పరిశీలించి నోటీసులను ఉపసంహరించాలని, క్రమశిక్షణా చర్యల నుండి మినహాయించాలని వారు కోరారు. జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్యల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)లకు మెమోరాండం సమర్పించారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, స్థానిక ఎంపీ మరియు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఉపాధ్యాయులు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని తపస్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బాధ్యులు కనకోటి హరిచరణ్, ఎర్రమరాజు సంపత్ కుమార్, ఎర్రమరాజు శ్రీనివాసరాజు, చేరాల వెంకటేశ్వర్లు, దేవునూరి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్‌తో పాటు పలువురు నాయకులు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సత్తు మల్లేశం మాట్లాడుతూ, పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలతో నేడు భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, ఆయన మన ప్రాంతానికి చెందినవారు కావడం గర్వకారణమని అన్నారు. వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, ప్రధానిగా పీవీ దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన గొప్ప నేత అని, ఆయన తీసుకువచ్చిన పారిశ్రామిక విధానాలు, గ్లోబలైజేషన్ ద్వారా భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందని పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షునిగా, భారత ప్రధానిగా పీవీ చేసిన సంస్కరణలు దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చాయని, మైనారిటీ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రిగా నియమించి దేశాన్ని ముందుకు నడిపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కాంగ్రెస్ శ్రేణులు పీవీ ఆశయ సాధన కోసం ఆయన కన్న కలలను నెరవేర్చడానికి కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు శ్రావణ్ నాయక్, వంగల విద్యసాగర్, దన్న సింగ్, పొన్నం మధు, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజు కుమార్, గంగుల దిలీప్, పర్వత మల్లేశం, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, వీర దేవేందర్, సత్తినేని శ్రీకాంత్, సరిల్లా రతన్ రాజు, సుదర్శన్, స్వప్న శ్రీ తదితరులు పాల్గొన్నారు.


# హుస్నాబాద్‌ను జిల్లా చేయాలని డిమాండ్



**హుస్నాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ పోరాటాల ఖిల్లా, ఉద్యమాల గడ్డగా చరిత్రలో నిలిచిందని, ఇక్కడి ప్రజలకు ప్రత్యేక నాయకత్వం ఉన్నదని అన్నారు. పొట్లపెల్లి స్వయంభు రాజరాజేశ్వర దేవస్థానం, ఉమ్మాపూర్ గుట్టల్లో బయన్నదేవుడు, కొత్తకొండ వీరభద్ర స్వామి, సమ్మక్క సారలమ్మ, సర్వాయి పాపన్న వంటి పుణ్యక్షేత్రాలు, ఆసియా ఖండంలో అతిపెద్ద స్తూపం, ఉమ్మాపూర్ గుట్టల్లోని పురాతన గోడలు, హుస్నాబాద్ ఎల్లమ్మ జాతర, రాయికల్ వాటర్‌ఫాల్స్, నర్సింగాపూర్ లక్కాకులమ్మ వంటి ఆధ్యాత్మిక సాంస్కృతిక ప్రదేశాలు ఈ ప్రాంత ప్రత్యేకత అని వివరించారు. హుస్నాబాద్ మూడు జిల్లాలైన కరీంనగర్, సిద్దిపేట్, హనుమకొండలకు 40 కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల ప్రజలు విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యంతో బాధపడితే 40 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని, ప్రమాదం ఎక్కువైతే మధ్యలోనే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు పై చదువుల కోసం మూడు జిల్లాలకు వెళ్లాల్సి రావడం, రైతులు పండించిన పంటలను వాహన సదుపాయం లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి రావడం వంటి సమస్యలను ప్రస్తావించారు. అందువల్ల కరీంనగర్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల నుండి మూడు మండలాలు చొప్పున తీసుకుని, హుస్నాబాద్‌లోని ఏడు మండలాలను కలిపి మొత్తం 16 మండలాలతో హుస్నాబాద్‌ను జిల్లా చేస్తే అన్ని సదుపాయాలు ఇక్కడే లభిస్తాయని, ఎవరికి నష్టం జరగకుండా హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. హుస్నాబాద్‌ను జిల్లా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉన్నావ్ రేప్ కేసులో దోషికి యావజ్జీవ శిక్ష సస్పెండ్.

### బెయిల్ మంజూరు



**న్యూఢిల్లీ డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉన్నావ్ రేప్ కేసులో బీజేపీ బహిష్కృత నాయకుడు కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ప్రత్యేక కోర్టు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను ఢిల్లీ హైకోర్టు మంగళవారం సస్పెండ్ చేసింది. యావజ్జీవ కారాగార శిక్షను సస్పెండ్ చేస్తున్నట్లు జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్, జస్టిస్ హరీశ్ వైద్యనాథన్ శంకర్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. దోషిగా నిర్ధారణ అయితే శిక్షా కాలంలోని మిగిలిన భాగాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలోని మఖీ గ్రామంలో 2017 జూన్‌లో ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడి పోలీసు అధికారులతో కుమ్మక్కై బాధితురాలి తండ్రిని హత్య చేసినందుకు సెంగర్‌కు తీస్ హజారీ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

# యూత్ కాంగ్రెస్ రివ్యూ మీటింగ్




**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా రివ్యూ మీటింగ్ జరిగింది. జిల్లా అధ్యక్షుడు మొత్తం ముత్యం శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖాలీద్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతినెల యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలను నిర్వహించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చి టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చొప్పదండి, హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ సమావేశం




**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం జరిగింది. కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటీల నియామకంపై చర్చించారు. కార్పొరేషన్ ప్రాంతాన్ని నాలుగు జోన్లుగా విభజించి, ఒక్కో జోన్‌కు స్వాతంత్ర సమరయోధుని పేరు పెట్టే వినూత్న ఆలోచనను ఆయన వెల్లడించారు. గతంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సమచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో జిల్లా కమిటీ నియామక ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని, కార్యకర్తలు అభద్రతా భావానికి లోను కావద్దని అంజన్ కుమార్ సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎండి తాజ్, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, శ్రావణ్ నాయక్, మహమ్మద్ అజీమ్, బోనాల శ్రీనివాస్, అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్, వంగల విద్యాసాగర్, దన్న సింగ్, కుంభాల రాజు కుమార్, గంగుల దిలీప్, చింతల కిషన్, పొన్నం మధు, సుదర్శన్, గడ్డం శ్రీరామ్, సత్తినేని శ్రీకాంత్, రాచర్ల పద్మ, ములకల కవిత, వీర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై రజక సంఘం ఆగ్రహం



**గోదావరిఖని, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం రజక సంక్షేమ సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీ నేత యుగేందర్ తమ కులాన్ని అవమానించేలా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లో భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కౌశికహరి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో యుగేందర్ "నీవు చాకలి సదువు చదువుకున్నావా" అంటూ మాట్లాడిన విషయంపై మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, రజకులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదని, తమను సమాజంలో అందరూ గౌరవిస్తారని గుర్తుచేశారు. "కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఇదేనా?" అని ప్రశ్నించారు. వీరనారి చాకలి ఐలమ్మ స్పూర్తితో తమ జాతిలోనూ ఉన్నత విద్యను అభ్యసించిన వారు ఎందరో ఉన్నారని, "చాకలి వాళ్లకు చదువురాకూడదా?" అంటూ మండిపడ్డారు. ఈ సమావేశంలో రజక సంఘం అధ్యక్షుడు బండి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవయ్య, రాగుల రవీందర్, పైడి రాజయ్య, బిజిగిరి వెంకటరాజం, మామిడి కుమార్, పైడిపల్లి శ్రీనివాస్, మామిడి పోశం, మామిడి మహేందర్, బోతారం సదానందం, పొన్నం సారయ్య, నగునూరు రాజేశం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**హుస్నాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ లక్ష్మీ గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. క్రైస్తవ మత పెద్దలు ఆయనకు ఆశీర్వచనం అందించారు. అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఫాస్టర్లు, ఇతర నేతలు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ శాంతియుతంగా, ప్రేమతో జీవించాలని, ఏసు ప్రభువు బోధించిన సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మత విద్వేషాలు లేకుండా పరస్పరం గౌరవించుకోవడం తెలంగాణ ప్రజా పాలనలో ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం చూపించి 25 లక్షల రూపాయలు కేటాయిస్తామని, శ్మశానవాటిక స్థల హద్దులు కూడా రేపు చూపిస్తామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి కావడంతో కాలువల ద్వారా ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, మెడికల్ పరంగా పీజీ హాస్పిటల్, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలతో హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, ఒకరినొకరు గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరగాలని సూచన



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరగాలని, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నారని ఆయన చెప్పారు. ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ఉండకూడదని, శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని వేడుకలు, బైక్ ర్యాలీలు, డీజేలు, భారీ సౌండ్ బాక్సులు, శబ్ద కాలుష్యం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడ్డాయని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లోనే వేడుకలు జరుపుకోవాలని, యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ధ్యేయమని, కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ





**ఫరూక్‌నగర్, డిసెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలంలోని చించోడు గ్రామంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆయను
"మనకు విద్యను అందించే గురువులు భగవంతునితో సమానులు. గురువులు చెప్పిన విద్యను క్రమశిక్షణతో ఆచరించి ఉన్నత స్థితిలో నిలవాలి. మనకు తోచిన సామాజిక కార్యక్రమాలను సమాజానికి అందించడం ద్వారా మన జీవితం మరింత పూర్ణతను పొందుతుంది" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు, పుస్తక కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, మాజీ మండలాధ్యక్షులు హనుమారి మురళీధర్, ఎల్కుర్తి జగదీశ్వర్, మండల కార్యదర్శి బండారు శంకర్, మండల కోశాధికారి గజవాడ యశ్వంత్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం కోశాధికారి సామాజికవేత్త నీల రవీందర్, ఆధ్యాత్మికవేత్త నక్క నరసింహులు, చించోడు పాఠశాల ఇంచార్జ్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతరావు, రవికుమార్, బాలయ్య, ఉపాధ్యాయురాలు వాణి తదితరులు పాల్గొన్నారు.

# నారు మడిని పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి



**హుస్నాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కనపేట మండలం చౌటకుంట తండాలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత మంగళవారం రైతు మాలోతు కిషన్ నారు మడిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో వాతావరణ మార్పుల కారణంగా నారు సరిగా పెరగకపోవడం, ఎర్రగా మారడం జరుగుతుందని, దీనివల్ల రైతులు అధికంగా రసాయనాలు వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని తెలిపారు. నారు పెరగకపోవడానికి తేమ లేకపోవడం, కలుపు మొక్కలు, పురుగులు, అధిక నీరు నిల్వ ఉండటం వంటి కారణాలు ఉన్నాయని వివరించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలలో నారు మడిని ప్రతిసారి ఒకే చోట కాకుండా మార్చడం, ఎత్తులు వంపులు లేకుండా సరిచూడడం, మడిని దున్నిన వారం తర్వాత మొలక వేయడం ముఖ్యమని సూచించారు. నాటు వేసే వారం ముందు కార్బోఫ్యూరన్ గుళికలు ఎకరాకు కిలో చొప్పున వేయడం ద్వారా మొగిపురుగులను నివారించవచ్చని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే నారు మడులు బాగా పెరుగుతాయని ఆమె రైతులకు అవగాహన కల్పించారు.

# కరీంనగర్ పోలీసులకు ఆర్బీఐ అవగాహన సదస్సు

**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని 'అస్త్ర' హాల్లో ఈ-బాట్ కార్యక్రమం జరిగింది. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు, నకిలీ నోట్ల గుర్తింపు వంటి అంశాలపై పోలీసు అధికారులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త పద్ధతులపై పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలంటే సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఆయన పేర్కొన్నారు. సదస్సులో 'డిజిటల్ అరెస్ట్', లాటరీ స్కామ్‌లు, అనుమానాస్పద లింక్‌ల ద్వారా జరుగుతున్న మోసాలపై వివరించారు. యూపీఐ, నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రతపై అవగాహన కల్పించారు. అసలు నోట్లను నకిలీ నోట్లతో పోల్చి గుర్తించే విధానం, నోట్ రీఫండ్ నియమాలు, డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు ఫిర్యాదు చేసే విధానం, ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. నగదు రహిత లావాదేవీల ప్రయోజనాలు, సైబర్ భద్రతా చిట్కాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్బీఐ అధికారులు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల వన్ డే కిసాన్





**పెద్దపల్లి, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు వన్ డే కిసాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కనగర్తి గ్రామంలోని రైతు కలవేనా బాపయ్య వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, పంటలు ఎలా సాగుతాయో ప్రత్యక్ష అనుభవం పొందారు. వరి నాట్లు వేసే విధానం, నారు నుండి పంట చేతికి వచ్చే వరకు ఉండే దశలు, ఆ దశల్లో ఎదురయ్యే కష్టాలు వంటి అంశాలను రైతులను ప్రశ్నిస్తూ విద్యార్థులు తెలుసుకున్నారు. రైతులను శాల్వాలతో సత్కరించి, వారిచే కేక్ కట్ చేయించారు. అనంతరం జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. నాట్లు వేసిన తర్వాత విద్యార్థులు క్షేత్రంలోనే భోజనం చేసి, రైతులు పడుతున్న కష్టాలను గౌరవించాల్సిన అవసరాన్ని తమ మాటల్లో వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఏర్పాటు చేయగా, రజనీ దేవి, కుమారస్వామి, అలేఖ్య, ఆకుల అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా మహాసభలు

**పెద్దపల్లి, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశ స్వాతంత్ర్యం కోసం విద్యార్థులను చైతన్యం చేసి పోరాడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని, గత 90 ఏళ్లుగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తున్న చరిత్ర తమదేనని రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలో ఘనంగా జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా 4వ మహాసభలు, విద్యార్థి మహా ప్రదర్శన ర్యాలీతో ప్రారంభమయ్యాయి. జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి కమాన్ చౌరస్తా మీదుగా ఎన్ఎస్ గార్డెన్స్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు మార్కపురి సూర్య ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం మతం పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని, కొత్త జాతీయ విద్యా విధానం ద్వారా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని, ఎలక్ట్రిక్ స్కూటీలు, ఉచిత ఇంటర్నెట్, విద్య భరోసా కార్డు, స్కాలర్షిప్‌లు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి వాగ్దానాలు ఇంకా నెరవేరలేదని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, లేకపోతే మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మహాసభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, కోశాధికారి ఎల్కపల్లి సురేష్, ఇతర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కనకదుర్గ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం 59వ డివిజన్ పరిధిలోని కనకదుర్గ కాలనీలో రూ. 74.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపడేలా ప్రణాళికబద్ధంగా పనులు అమలు చేస్తున్నామని, ప్రతి డివిజన్‌లో అవసరమైన పనులను గుర్తించి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ వసంత, డివిజన్ ఇంచార్జ్ కేతిడి దీపక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కిరణ్, నాయకులు నాగరాజు, సమ్మయ్య, సుదర్శన్ రెడ్డి, సుగుణ, అధికారులు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు. తరువాత వరంగల్ కాథలిక్ డయాసీస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ దుగ్గెంపూడి విజయపాల్ రెడ్డిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫాదర్ విజయపాల్, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫాదర్ విజయపాల్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మార్క విజయ్, ఫాదర్ కె. జోసెఫ్, ఫాదర్ అను కిరణ్, ఫాతిమా కేథడ్రల్ చర్చ్ ప్రెసిడెంట్ బొక్కా దయాసాగర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# టి.ఎస్.యు.టి.ఎఫ్ రాయపర్తి మండల నూతన కమిటీ ఎన్నిక

**-రాయపర్తి మండల అధ్యక్షునిగా గొడిశాల మల్లేశం, ప్రధానకార్యదర్శిగా గుస్క శశిధర్**

**రాయపర్తి, డిసెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్**
:టి.ఎస్.యు.టి.ఎఫ్ రాయపర్తి మండల అధ్యక్షునిగా గొడిశాల మల్లేశం, ప్రధానకార్యదర్శిగా గుస్క శశిధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాయపర్తి మండల మహాసభలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ రాయపర్తి మండల అధ్యక్షునిగా గొడిశాల మల్లేశం, ప్రధానకార్యదర్శిగా గుస్క శశిధర్, ఉపాధ్యక్షులుగా ఎం.సుధాకర్, జ్యోత్స్న, కోశాధికారిగా ఇ.కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా కరుణాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ తమను ఏకీగ్రీవంగా ఎన్నుకన్నందుకు కృత్ఞతలు తెలియజేశారు. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ చురుకైన పాత్ర పోషిస్తున్నదని, ఇక ముందు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. పెండింగ్ బిల్లులు, డి.ఎ. లను విడుదల చేయాలని, పి.ఆర్.సి ని తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం టి.ఎస్.యు.టి.ఎఫ్ పోరాడుతున్నదని తెలిపారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయుల టెట్ వివాదాన్ని పరిష్కరించడానికి సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తేదీ 24.12.2025 న నర్సంపేటలో జరిగే జిల్లా విస్తృత కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సంతోష్, సువర్ణ గ్రేస్, సుమలత తదితరులు పాల్గొన్నారు.


ప్రధానకార్యదర్శి: గుస్క శశిధర్


అధ్యక్షులు: గొడిశాల మల్లేశం

# బాలసదనము, శిశుగృహ పరిశీలన




**కరీంనగర్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలసదనము మరియు శిశుగృహ పిల్లల సంరక్షణ కేంద్రాలను ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సాధికారత జడ్జి ఇంచార్జి కే. రాణి సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. దత్తత మరియు పోస్టర్-కేర్ సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సాధికారత విభాగం సూపరిండెంట్ సుజాత, బాలసదన్ సూపరింటెండెంట్ సంతోషిని, శిశుగృహ మేనేజర్ ఇంచార్జ్ డోలి తేజస్విని, కీర్తి, రమ, సోషల్ వర్కర్ ఇంచార్జ్ సాదినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాంద్ ఖాన్ గూడలో ఉపసర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం



**మంచాల, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచాల మండలం అస్మత్‌పూర్ అనుబంధ గ్రామమైన చాంద్ ఖాన్ గూడకు చెందిన గొడుగు శ్రీకాంత్ ముదిరాజ్ 8వ వార్డు సభ్యుడిగా విజయం సాధించి సోమవారం గ్రామ సర్పంచ్ శివ యాదవ్‌తో కలిసి ఉపసర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యుడు వంశి, యువ నాయకులు మాదం వంశీ రాజ్, లోకేష్ రాజ్, నరేష్, సాయి, జగన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్‌లో నూతన సర్పంచి వేముల భాస్కర్‌కు సత్కారం

**గంగాధర, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామపంచాయతీకి నూతన సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన వేముల భాస్కర్‌ను స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పడకండి సంతోష్, ప్రధాన కార్యదర్శి నాళ్ల రామ్, ఉపాధ్యక్షుడు రేగురి అభిలాష్, బొడ్ల లక్ష్మీకాంతం, ముఖ్య సలహాదారుడు నలుమాచు హరికిషన్, బిక్కుమల్ల నాగరాజు, కోశాధికారి బొడ్ల శ్రీనివాస్, సభ్యుడు గుండ సందీప్ తదితరులు పాల్గొని సత్కారం చేశారు. మధురానగర్ ఆర్యవైశ్య సోదరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్త సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు.



# వరంగల్‌లో గరీబ్ నవాజ్ గీలాబ్ కార్యక్రమం

**వరంగల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద హాజరాత్ ఖాజా గరీబ్ నవాజ్ 814వ ఉర్సు సందర్భంగా గీలాబ్ తీయడం జరిగింది. ఈ గీలాబ్ షరీఫ్ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ మైనారిటీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, 41వ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో గరీబ్ నవాజ్ బోధనలు, సన్మార్గం, సౌభ్రాతృత్వం గురించి గుర్తుచేసుకున్నారు.



## భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్లగొండ ,డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా కలెక్టర్ మంగళవారం భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి పనులు పూర్తికావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను, సిబ్బంది, డాక్టర్ల అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తో పాటు, ఆసుపత్రిలో ఉన్న వైద్య సేవలు, పరికరాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,జిల్లా టి బి అధికారి డాక్టర్ కల్యాణ చక్రవర్తి, డిఈఓ బిక్షపతి, తహసిల్దార్ పద్మ ,ఎంపీడీవో వేదం రక్షిత, కనగల్ సర్పంచ్ నర్సింగ్ మురళి గౌడ్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

**- కనగల్ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠిలి**



**నల్గొండ ,డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కనగల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ప్రి మెట్రిక్ ఉపకార వేతనాల పంపిణీ పై వచ్చిన దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, దరఖాస్తుల శాతాన్ని ఎంపీడీవో,తహసీల్దార్ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాల కారణంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని కుల, ఆదాయ ధ్రువ పత్రాలను జారీ చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ,డిఈవో బిక్షపతి లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహిస్తూ పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరతగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను సైతం వెంటనే చెల్లించాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు.

## ఘనంగా గణిత ఉపాధ్యాయునికి సన్మానం



**దేవరకొండ డిసెంబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
డిండి మండల కేంద్రంలోనిఆల్ఫా మోడల్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు భారతి ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయుడు ముడి లింగమయ్యను విద్యార్థులు శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటామని కొనియాడారు. గణిత ఉపాధ్యాయుడు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడని, ప్రతి నిత్యం అందరు కూడా గణితాన్ని ఇదోరకంగా ఉపయోగిస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్, సినీ, భార్గవి, కీర్తి, మహర్జున, పూజ, సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన పూర్వ విద్యార్థులు

**అమ్రాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఈ సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్‌తో పూర్వ విద్యార్థుల ప్రతినిధి బృందం



చర్చించింది.ప్రతినిధి బృందంలో బాలకిష్టయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు, అంజయ్య, నీలా శ్రీనివాసులు, పాపిశెట్టి అశోక్ కుమార్, ఎం.డి. జమిల్, బాలల హక్కుల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కో-కన్వీనర్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చునూరులో మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ



**మానకొండూర్, డిసెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పచ్చునూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మధుసూదనాచారి హాజరయ్యారు. పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ పారునంది కిషన్, ఉప సర్పంచ్ ముడగాని అనిల్, వార్డు సభ్యులు పిట్టల సుశీల, పిట్టల మల్లేష్, కాలువల రవి, కంది పవిత్ర పాల్గొన్నారు.మానకొండూర్ మండల బిజెపి అధ్యక్షుడు కందిరాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సిరిసిల్ల చంద్రయ్య, జిల్లెల్ల మల్లేష్, కూరాకుల రాజు, బాలగోని శ్రీను, పిన్నింటి రాజేందర్ రెడ్డి, కోమల మహేష్, ఆరెపల్లి క్రాంతి తదితరులు హాజరై విద్యార్థులను అభినందించారు.

## జగద్గిరిగుట్టలో వాసవీ మాత క్యాలెండర్ ఆవిష్కరణ

**జగద్గిరిగుట్ట,డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జగద్గిరిగుట్ట డివిజన్‌లోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో



రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం, న్యాయం, త్యాగానికి ప్రతీక అయిన వాసవీ మాత ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. అంతకుముందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ నేటి శంకర్ గుప్తా, ఫౌండర్ చైర్మన్ రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా, గౌరవ చైర్మన్ కాశం కైలాసం గుప్తా, అధ్యక్షుడు ఉప్పల రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు గుప్తా, ఖజానాదారు మహంకాళి సురేష్ గుప్తా, అదనపు వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి స్వామి గుప్తా, జాయింట్ సెక్రటరీ అంగడి సత్యనారాయణ గుప్తా, ఉపాధ్యక్షులు లక్ష్మీనరసయ్య గుప్తా, షెర్విరాల కృష్ణమూర్తి గుప్తా, పులిగిల్ల నర్సింహులు గుప్తా, గజ్జి ఉపేందర్ గుప్తా, డివిజన్ మైనార్టీ నాయకుడు అజమ్, నాయకులు పాపులు గౌడ్, బాబు గౌడ్, మల్లేష్ గౌడ్, జైహింద్, బ్రహ్మానంద చారి, అంజయ్య, మహేందర్, నాని, విగ్నేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థుల ఘన విజయం




**ఆమనగల్లు, డిసెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
2025లో నిర్వహించిన తొలి నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాం పియన్ షిప్ పోటీల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) ఆమనగల్లు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. మాస్టర్ సోను శిక్షణలో రాటుదేలిన ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటి, మొత్తం 18 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించి ఘన విజయాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను బీఎస్ కే ఏ వ్యవస్థాపకులు, గ్రాండ్ మాస్టర్ షిహాన్ పృథ్వి అత్యంత విజయవంతంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి అనేక జట్లు పాల్గొన్న ఈ పోటీలో అన్ని జట్లతో పోలిస్తే కేజీబీవీ ఆమనగల్లు విద్యార్థులు అత్యధికంగా 18 బంగారు పతకాలు సాధించడం విశేషం. ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలవడమే కాకుండా, రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ వేదికపై కూడా ఆమనగల్లు విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పింది. జాతీయ స్థాయిలో ఇన్ని పతకాలు సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని విజయవార్త తెలుసుకున్న ప్రిన్సిపల్ పద్మజ్యోతి ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు,కోచ్ సోనూ కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత కష్టపడి మరిన్ని పతకాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో కూడా మన దేశానికి ప్రాతినిధ్యం వహించి పాఠశాల పేరును నిలబెట్టాలని ఆమె ఆకాంక్షించారు.

## కబడ్డీ రైడర్ కు సన్మానం



**ఆమనగల్లు, డిసెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇటీవల జరిగినటువంటి అంతర్జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలో తెలంగాణ టీంకు కెప్టెన్ గా వ్యవహరించి, అత్యుత్తమ రైడర్ గా రాణించిన విద్యార్థి సాయిచరణ్ ను ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు అధ్యక్షతన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.... విద్యార్థులు ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని అంకితభావంతో కృషిచేసి, లక్ష్యాన్ని చేరుకొని విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, భాస్కర్, కళాశాల అధ్యాపకులు జై పాల్,పర్వతాలు, నాగమణి, విష్ణు రవి, విజయ, రాజు, వేణుగోపాల్, సుశీల విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండెక్కిన కోడిగుడ్లు

**ఆమనగల్లు, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కోడిగుడ్ల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. రెండు నెలల క్రితం కోడి గుడ్డు ధర రూ.6 ఉండగా ప్రస్తుతం రూ.8 పలుకుతుంది. ఏటా శీతాకాలం సీజన్లో వీటి



విక్రయాలు ఎక్కువగా జ రుగుతుంటాయి. ధరలు పెరుగడంతో అమ్మకాలు తగ్గాయని, దీనికి అంతటికి ప్రధాన కారణం గుడ్ల ఉత్పత్తి తగ్గడమేనని వ్యాపారాలు చెబుతున్నారు.

**60 లక్షల నుంచి 40 లక్షల వరకు**


ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతంలో రోజు సుమారు 60 లక్షల గుడ్లు ఉత్పత్తి అయ్యేటివి. ప్రస్తుతం 40 లక్షలకు పడిపోయింది. పౌల్ట్రీ షెడ్లు ఎక్కువగా నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎక్కువ ఉన్నాయి. వనపర్తి మహబూబ్నగర్ జిల్లాలో కొంతమేర ఏర్పాటయ్యాయి.

**మధ్యాహ్న భోజనం పై ప్రభావం**

గతంలో 20వేల గుడ్లు ఉత్పత్తి అయ్యే ఒక కోళ్ల షెడ్డులో ప్రస్తుతం 13000 మాత్రమే అవుతున్నాయి. భారీగా వ్యత్యాసం రావడంతో వాటి ధరలు పెరిగాయి. సామాన్యులు కొనాలంటే జంకుతున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండి,వారే ఏజెన్సీ వారు విద్యార్థులకు అందించే గుడ్లలో కోత పెడుతున్నారు.

## ఎప్‌స్టీన్ ఫైళ్లలో ట్రంప్ పేరు

**వాషింగ్టన్ డిసెంబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించి విడుదలవుతున్న డాక్యుమెంట్లతో ప్రముఖుల పేర్లు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు చెందిన ప్రైవేట్ జెట్లలోని కనీసం ఎనిమిది విమానాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్



ట్రంప్ ప్రయాణించిన విషయం తాజా డాక్యుమెంట్ల ద్వారా వెల్లడైంది.ఆయన విమాన ప్రయాణికుడిగా నమోదై ఉన్న విషయం మంగళవారం అమెరికా న్యాయ శాఖ వెబ్‌సైట్‌లో విడుదల చేసిన డాక్యుమెంట్ల ద్వారా నిర్ధారణ అయ్యింది.

# కడ్తాల్ మహా పిరమిడ్ లో ధ్యాన సంబరం









కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్ లో ధ్యాన మహాయాగం వైభావంగా జరుగుతుంది. ఈ సంబురాలకు రెండు తెలుగు రాష్టాలతో పాటు ఇతర రాష్టాల ద్యానులు పిరమిడ్ లో సందర్శన ఫోటో దృశ్యాలు...

## పెద్ద సంఖ్యలో పాల్గొన్న ద్యానులు, పిరమిడ్ మాస్టర్లు

**కడ్తాల్, డిసెంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో పత్రీజీ ధ్యాన మహాయాగం మంగళవారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. పండిత్ సంజయ్ సింగ్ బృందం అధ్బుతంగా సంగీత నాధ ధ్యానం నిర్వహించారు. ఈ సంగీత నాద ధ్యానంలో పెద్ద ఎత్తున పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు పాల్గొని మూడు గంటల పాటు ఎంతో శ్రద్దగా ధ్యానం చేసి ఆనందంతో నృత్యం చేసారు. సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు పాల్గొని ధ్యానులతో కలిసి డ్యాన్స్ చేసి సందడి చేసారు. చిత్తూరు జిల్లా దామరకుప్పం గ్రామంలో గల శ్రీ గోవింద పిరమిడ్ వ్యాలీ ధ్యాన బృందావనం ఏవీ ని ప్రదర్శించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు పిరమిడ్ స్థాపన, పిరమిడ్ లో చేసిన కార్యక్రమాలు, భవిష్యత్తులో తాము చేయబోయే ధ్యాన ప్రచారం గురించి తెలియజేసారు. అనంతరం పిరమిడ్ ఆఫ్ ఇండియా ఏవీని ప్రదర్శించగా పార్టీ కమిటీసభ్యులు పిరమిడ్ పార్టీ గురించి వివరించారు. పిరమిడ్ పార్టీ విస్తరణకు చేసిన కృషిని, పిరమిడ్ పార్టీ లక్ష్యాల గురించి తెలియజేసారు. అనంతరం అక్షయ పాత్ర అన్నదానం ట్రస్ట్ ఏవీ, అలాగే పిరమిడ్ స్పిరిచ్యువల్ సైన్స్ అకాడమీ ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు తాము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే శ్రీనవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు, ఈ పిరమిడ్ ను ఎప్పుడు స్థాపించింది, ధ్యాన ప్రచారానికి తాము చేస్తున్న కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేయబోయే పనుల గురించి తెలిపారు. బ్రహ్మర్షి పితామహా పత్రీజీ జీవిత చరిత్రపై రూపొందించిన పత్రీజీ ఫిలిమ్ ట్రైలర్ ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. ఈ ట్రైలర్ లో బ్రహ్మర్షి పత్రీజీ విజువల్స్ చూసి ధ్యానులు మధురానుభూతులకు లోనవుతున్నారు. ట్రైలర్ అధ్బుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ ఫిలిమ్ కు పిరమిడ్ మాస్టర్ వెంకట్ దర్శకత్వం వహించారు.తాను పొందిన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరికీ పంచాలని జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి బ్రహ్మర్షి పత్రీజీ అని కొనియాడారు మాజీ సీబీఐ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ కార్తికేయన్. ధ్యానాన్ని అందరికీ అతి సులువైన మార్గంలో అందించారన్నారు. తన చివరి శ్వాస వరకు ధ్యాన జగత్ కోసం కృషి చేసారని ప్రశంసించారు. బ్రహ్మర్షి పత్రీజీ అందరినీ ఎంతగానో ప్రేమించేవారని, స్వయంగా వంట చేసి అందరికీ వడ్డించేవారని అలాంటి గురువును ఎనాడైనా చూసామా అని ప్రశ్నించారు. మహేశ్వర మహాపిరమిడ్ ను అధ్బుతంగా తీర్చిదిద్దారని, రాబోవు రోజులో ఈ పిరమిడ్ టూరిజం స్పాట్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతి పిరమిడ్ మాస్టర్ బాగా కష్టపడి మొత్తం మానవాళికి ధ్యానాన్ని అందించాలని సూచించారు. కైలాసపురిలోని మహేశ్వర మహా పిరమిడ్ లో ఘనంగా జరుగుతున్న ప్రతీజీ ధ్యాన మహాయాగంలో ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమంలో ధ్యానం, జ్ఞానానికి సంబంధించిన పలు అంశాలపై చక్కటి చర్చ జరుగుతోంది. పత్రీజీ ధ్యాన మహాయాగంలో మూడో రోజు నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు కిశోర్, 108 శ్రీనివాసరావు, పిరమిడ్ చారీ, సురేష్, పిరమిడ్ విజయ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాము ఎప్పుడు ధ్యాన మార్గంలోకి వచ్చింది. ఎన్ని పిరమిడ్ లను నిర్మించింది. ఎందుకు పిరమిడ్ లు మూడింతలు శక్తివంతం అనే దానిపై చక్కగా వివరించారు. పిరమిడ్ అనే పదం ఎంతో ఎనర్జీతో కూడకున్నదని తెలిపారు.పిరమిడ్ అనేది ప్రపంచంలో సెంటర్ పాయింట్ లో ఉంటుందని, మూడింతల శక్తివంతమైనవని, ఇది సైన్స్ పరంగా కూడా రుజువైందని తెలిపారు.పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ అందిస్తున్న సందేశాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో పరిణిత పత్రీ అహింసా అనే అంశం గురించి చక్కగా వివరించారు. హింసించబడ్డ ఏది కూడా తినకూడదని సూచించారు. సాత్విక ఆహారమే తిసుకోవాలన్నారు. అహింసా అనేది ఆహారంలోనే కాకుండా మన అలోచనలు, మాటల్లో కూడా ఉండాలని తెలిపారు. ఎవరినీ కూడా దూషించకూడదని, విమర్శలు చేయకూడదన్నారు.మనసా, వాచా, కర్మణా అహింసా పాటించాలని స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరూ అహింసా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గుండ్రాతి శారద గౌడ్ విజయం కోసం లాయర్లకు పిలుపు




**మహబూబాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలిగా పోటీ చేస్తున్న హైకోర్టు సీనియర్ న్యాయవాది గుండ్రాతి శారద గౌడ్ మహబూబాబాద్ బార్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో లాయర్లను ఉద్దేశించి ప్రసంగించారు.ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు న్యాయవాదుల సమస్యలపై ఎవరూ చేయని పనులు చేసి చూపిస్తానని, బార్ కౌన్సిల్ సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ బార్ కౌన్సిల్‌లో సమూల మార్పులు తీసుకురావాలని, న్యాయవాదులకు ప్రభుత్వం ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అందేలా చేయాలని, కనీసం బ్యాంకు రుణం కూడా పొందలేని పరిస్థితిని తొలగించేందుకు ప్రత్యేక ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు.మహిళా న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు రూపకల్పన చేయాలని, న్యాయవాదుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ లక్ష్యాల సాధనకోసం ప్రత్యేక మానిఫెస్టోతో ముందుకు వచ్చానని వివరించారు.ఇప్పటివరకు తెలంగాణ బార్ కౌన్సిల్‌లో మహిళా న్యాయవాదులకు రిజర్వేషన్ లేకపోయినా, ఇప్పుడు అది సాధించి మొదటిసారి మహిళా న్యాయవాదిగా పోటీ చేస్తున్నానని ఆమె పేర్కొన్నారు. తన బయోగ్రఫీ, సాధించే గుణం, ప్రశ్నించే ధైర్యం పరిశీలించి, బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని లాయర్లను కోరారు.

## భవిష్యత్తు బీజేపీదే - తల్లోజు ఆచారి





**ఆమనగల్, డిసెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్ పట్టణంలోని ఎస్‌ఎస్‌ఎస్ గార్డెన్‌లో కల్వకుర్తి బీజేపీ నియోజకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన 14 మంది సర్పంచులు, 35 మంది ఉప సర్పంచులు, 310 మంది వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు.ఈ సభకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు, నాగర్‌కర్నూల్ ఇంచార్జ్ కె.వి.ఎల్.ఎన్. రెడ్డి రాజు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తల్లోజు ఆచారి మాట్లాడుతూ – బీజేపీ సాధించిన ఫలితాలు ఎవరు ఊహించనివని, పార్టీ సిద్ధాంతాలను నమ్మి కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలను గ్రామ ప్రజలు విశ్వసించి గెలిపించారని అన్నారు. దేశంలో మార్పు కోరేది బీజేపీ మాత్రమేనని, యువత వల్లే ఆ మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్ ఎన్నికల్లో బీజేపీనే దేశానికి దిక్సూచి అవుతుందని స్పష్టం చేశారు.ఓటమి అనేది గెలుపు మెట్లకు నాంది మాత్రమేనని, విశ్వసనీయతను నిరూపించుకుంటే విజయం తప్పకుండా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంఎల్‌ఏలకు రావాల్సిన ఐదు కోట్ల రూపాయల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని విమర్శించారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రావిడెంట్ నిధులు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నదని మండిపడ్డారు.మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పట్టించుకోలేదని, గాంధీ సిద్ధాంతాలను బీజేపీ అమలు చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేస్తోందని గుర్తుచేశారు. బీజేపీ పట్టణ పార్టీ మాత్రమే కాదని, గ్రామాల్లో కూడా గెలుస్తుందని నిరూపించిందని అన్నారు.రానున్న రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో జిల్లా పరిషత్, మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ నుంచి గెలిచిన కొంతమంది ఇతర పార్టీలలోకి వెళ్లారని వ్యాఖ్యానిస్తూ, బీజేపీ తరువాత కమ్యూనిస్టులకే కొంత చిత్తశుద్ధి ఉంటుందని అన్నారు.గ్రామాల్లో ప్రతి వారం స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని, అవినీతి లేకుండా పాలన సాగించాలని సూచించారు. నీతి, నిజాయితీతో పనిచేస్తే గౌరవం సహజంగానే వస్తుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేస్తుందని తెలిపారు.

# నల్లగొండ నుండే యుద్ధం మొదలు- కేటీఆర్



**నల్లగొండ, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల అభినందన సభ మంగళవారం నల్లగొండ పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గెలిచినవారికి, ఓడినవారికి సమానంగా అభినందనలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 30-40 శాతం స్థానాలను గెలుచుకోవడం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫలితాలు చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు నిర్వహించాలా అనే ఆలోచనలో పడిందని, సహకార ఎన్నికలను ఎందుకు వాయిదా వేస్తున్నారని ప్రశ్నించారు.గత రెండు సంవత్సరాలుగా కేసుల పేరుతో కాలక్షేపం తప్ప ఏదీ నిరూపించలేకపోయారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను బెదిరిస్తున్నారని ఆయన విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన పథకాలు ఎక్కడున్నాయో ప్రశ్నిస్తూ రైతుబంధు, ఇందిరమ్మ భరోసా, వికలాంగులకు 6000, వితంతువులకు 4000, ఆడపడుచులకు తులం బంగారం, బతుకమ్మ చీరలు, రెండు లక్షల ఉద్యోగాలు, బీసీలకు 42% రిజర్వేషన్లు మొత్తం 420 హామీలను అమలు చేయలేక కేసీఆర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా ధైర్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామపంచాయతీకి నిధులు సమానంగా వస్తాయని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే జిల్లా వ్యాప్తంగా లీగల్ సెల్లు ఏర్పాటు చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకులు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు, ఇంటింటికి కృష్ణా జలాలు ఇవన్నీ కేసీఆర్ పాలనలోనే సాధ్యమయ్యాయని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం లేకపోయినా జిల్లా వ్యాప్తంగా 250 స్థానాలు గెలిపించడం ప్రజల అపార నమ్మకానికి నిదర్శనమని కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ సభలో జిల్లా అధ్యక్షులు రవీందర్ కుమార్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బడుగు లింగయ్య యాదవ్, బోనగిరి దేవేందర్, అయితగాని యాదయ్య, కటికం సత్తయ్య గౌడ్, చాడ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## షాపూర్‌నగర్ మార్కెట్ వ్యాపారుల సమస్యలపై స్పందన



**షాపూర్‌నగర్,డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాపూర్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు, పండ్ల వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు కాంగ్రెస్ నాయకుడు కూన రఘు గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌ను ఆయన నివాసంలో కలిశారు.వ్యాపారులు మాట్లాడుతూ మార్కెట్ పరిసరాల్లో పాదచారులు రోడ్లు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మార్కెట్ వద్ద జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని, వ్యాపారులకు అనవసర ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసుల చర్యల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని వినతిపత్రం ద్వారా కోరారు.వ్యాపారుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ వ్యాపారులు కల్లు రామ్, పన్నా లాల్, బలరాం, షఫీ, చాంద్, బిల్లా రవి, భాస్కర్, రాకేష్ భాటి, బల్ దేవ్, శ్రీనివాస్, మోజీ రామ్ భాటి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు - షాబుద్దీన్**



**కడ్తాల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామానికి చెందిన గూడూరు శిరీషకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్ ఓ సీ చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నర్సింహ్మాముదిరాజ్ సహకారం ద్వారా మంజూరైన చెక్కును అందించారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇటీవల దురదృష్టావతు ఏదో రకంగా అనారోగ్యం పాలైన పేదలకు చేయుతనిస్తుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల్ అధ్యక్షులు బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నారాయణ, వార్డు సభ్యులు యాదయ్య,చెనయ్య యాదవ్, రాజేందర్ యాదవ్, నింగారి మల్లేష్, నింజారి శ్రీను, రవీందర్, రమేష్ ,క్రాంతి కుమార్, చంద్రయ్య యాదవ్, జంగయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ల అమలుకు డిమాండ్



**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దళితుల జనాభా దామాషా ప్రకారం రాబోయే జి హెచ్ ఎం సి ఎన్నికలలో ఎస్ సి రిజర్వేషన్లు అమలు చేయాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ యువ నాయకుడు బి ఎస్ ఆర్ నాని పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ నేపథ్యంలో డిసెంబర్ 26న జగద్గిరిగుట్ట సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ వెల్లడించారు.ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న దళిత నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## క్రైస్తవుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి,డిసెంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధికి తాను నిరంతరం కట్టుబడి ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగానే క్రిస్మస్ వేడుకల నిర్వహణకు రెండు లక్షల రూపాయలు కేటాయించిందని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలోని చర్చిలకు 30 వేల రూపాయల చొప్పున మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఆయా నిధులను బ్యాంకు ఖాతాల ద్వారా వినియోగించుకోవాలని సూచించారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని చర్చిల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చర్చిల అభివృద్ధికి అవసరమైన పనులపై నిర్వాహకులు నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే రెండు ఎకరాల స్థలంలో క్రైస్తవ సంఘ భవన నిర్మాణంతో పాటు గ్రేవ్ యార్డ్ ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారి అఫ్జలుద్దీన్, ఉప కలెక్టర్ శ్రావ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, క్రైస్తవ సంఘ ప్రతినిధులు బెంజిమెన్, జానప్ప జాన్, రాజు, గోర్ల్ల అనిల్, గంధం బాలరాజు, వేణు, శ్రీకాంత్, తిమోతి తదితరులు పాల్గొన్నారు

## రైతే దేశ ఆర్థిక వెన్నెముక

**గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి డిసెంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** డిసెంబర్ 23న నేషనల్ ఫార్మర్స్ డే సందర్భంగా దేశానికి అన్నం పెట్టే రైతుకు ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి తెలిపారు.భూమిని తల్లిగా భావించి, విత్తనం విత్తి చెమటతో పంట పండించే రైతే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని అన్నారు. రైతుల సంక్షేమమే దేశ అభివృద్ధి అనే నమ్మకంతో తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ప్రధాని చౌధరి చరణ్ సింగ్ గారి జన్మదినాన్ని కిసాన్ దివస్‌గా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.నేటి రైతు సాగు ఖర్చులు, గిట్టుబాటు ధరల లేమి, నీటి కొరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాడని, వీటికి శాశ్వత పరిష్కారాలు అవసరమని అన్నారు. రైతు బాగుంటే గ్రామం బాగుంటుందని, గ్రామం బాగుంటే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అన్నదాతకు వందనం, రైతన్నకు జై అంటూ నేషనల్ ఫార్మర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్లకు గంతలు కట్టినా గణితానికి గంతలే లేవు



**వనపర్తి,డిసెంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి పట్టణంలోని మాస్టర్ మైండ్ హై స్కూల్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కళ్లకు గంతలతో గణిత అవధానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ అనంతప్ప యాదవ్ పాల్గొని విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే పలు మెలకువలను వివరించారు.

మెమరీ శతావదానంలో భాగంగా 1 నుంచి 100 వరకు అంకెలను వివిధ పేర్లతో అనుసంధానించి, కళ్లకు గంతలు కట్టుకొని ఆరోహణ, అవరోహణ క్రమాల్లో అంకెలను వివరించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. అలాగే మాయ కూడిక విధానంతో గణితాన్ని సులభంగా నేర్చుకునే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. గౌతమ్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సుదీర్ఘ యుద్ధాలకూ సిద్ధంగా ఉండాలి



**న్యూఢిల్లీ: డిసెంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** అణు దేశాలపై పాక్, చైనా నుంచి ముప్పు పొంచిన వేళ మన దేశం సుదీర్ఘ యుద్ధాలకు సిద్ధంగా ఉండాలని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఐఐటీ బాంబేలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు మనకు ముఖ్య సవాళ్లని తెలిపారు.'గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘ కాలిక ఘర్షణలకు సిద్ధపడాలి. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ పోరాట తీరును మార్చేస్తున్నాయి' అని ఆయన అన్నారు.

### కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించిన కొత్త సర్పంచులు



**కడ్తాల్, డిసెంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కడ్తాల్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను మంగళవారం కడ్తాల్ సర్పంచి బిక్షపతి, ఉప సర్పంచి యాదగిరి రెడ్డి, గానుగమర్ల తండా సర్పంచి సేవ్య నాయక్, ఉప సర్పంచి లక్పతినాయక్ సందర్శించారు. పాఠశాకు తొలిసారిగా వచ్చిన వారికీ పాఠశాల నిర్వాహకురాలు అనిత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంట్ బహూకరణ



**మహబూబాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు హైదరాబాద్ యూత్ అసెంబ్లీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 1.55 లక్షల రూపాయల విలువ చేసే ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను సంస్థ ప్రతినిధి నిహాల్ కృష్ణతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రారంభించారు. హైదరాబాద్‌లో పలు కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న "హైదరాబాద్ యూత్ అసెంబ్లీ స్వచ్ఛంద సంస్థ" చేయూతతో పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఉపాధ్యాయులు వారి సేవలను హర్షించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నిహాల్ కృష్ణ మాట్లాడుతూ – విద్యార్థుల తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు సురక్షిత తాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని, పాఠశాల విద్యార్థులకు తాగునీరు అందించే భాగ్యం దక్కడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి వాటర్ ప్లాంట్లను ఇప్పటికే అనేక చోట్ల బహూకరించామని, రానున్న రోజుల్లో మరికొన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ వెంకటేశ్వర్లు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కౌసర్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ ముందు ఆశా వర్కర్ల ధర్నా



**వెల్దండ, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని పీహెచ్సీ ముందు ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. లెప్రసీ సర్వేకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బి.ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్ల పోరాటం వల్ల లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తామని, పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని అధికారులు గతంలో హామీ ఇచ్చినా, నేటికీ చెల్లింపులు జరగలేదని విమర్శించారు. సర్వే మాత్రం చేయాలని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించడం లేదని, పనిభారం పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లో తక్కువ పారితోషికాలతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పేదలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు నెలకు 18,000 రూపాయల ఫిక్స్ వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పెండింగ్ లెప్రసీ బిల్లులు చెల్లిస్తేనే సర్వే చేస్తామని, ఇతర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆశా వర్కర్లు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వెల్దండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కె.స్వప్న, కార్యదర్శి గోరేటి వసంత, జిల్లా కోశాధికారి యాదమ్మ, రాణి, బాయ్, చంద్రకళ, మంగమ్మ, యాదమ్మ, జయమ్మ, అనిత, వెన్నెల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ



**ఎలిగేడు, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని ధూళికట్ట గ్రామంలో మంగళవారం సర్పంచ్ మారం కొమురయ్య ఆధ్వర్యంలో 1120 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు వైద్యాధికారిని ఝాన్సీ మాట్లాడుతూ నేటి నుండి ఈనెల 31 వరకు అన్ని గ్రామాల జీవాలకు నట్టల నివారణ మందులు వేయడం జరుగుతుందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వి ని చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొండ ఓదెలు, గోపాలమిత్ర సమ్మయ్య, మరియు కొత్త మల్లయ్య, ఎల్లయ్య, కనుకయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ టెక్నికల్ వింగులో మెరిసిన మహబూబాబాద్ యువకుడు సంకెపల్లి సాయినాథ్ రెడ్డి

**మహబూబాబాద్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబాబాద్ పట్టణానికి చెందిన సంకెపల్లి సాయినాథ్ రెడ్డి ప్రతిష్టాత్మక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌లో రాజస్థాన్ రాయల్స్ టీం నిర్వహించిన సూపర్ సెలెక్టర్ హాకథాన్లో విజేతగా నిలిచి అబుదాబి వెళ్లడం విశేషం. దేశవ్యాప్తంగా 8 వేల మంది పోటీ పడగా, ముంబైలో జరిగిన స్క్రీనింగ్‌లో 16 మంది ఎంపికయ్యారు. తరువాత దశలో 8 మంది, ఆపై 3 మంది మాత్రమే ఎంపికయ్యారు. ఆ ముగ్గురిలో ఒకడిగా మన తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సాయినాథ్ రెడ్డి నిలవడం గర్వకారణం. యూఏఈలోని అబుదాబిలో జరిగిన ఐపీఎల్ ఆక్షన్‌లో రాజస్థాన్ రాయల్స్ టీం కోచ్ సంగక్కర, డైరెక్టర్ ఆఫ్ స్ట్రాటజీ జైల్స్‌లకు క్రీడాకారుల వివరాలు, విశ్లేషణలు ప్రజెంటేషన్ ద్వారా అందించి తగిన ఫీడ్‌బ్యాక్




ఇచ్చారు. సాయినాథ్ రెడ్డి మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయులు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి కీర్తనా రెడ్డి దంపతుల పెద్ద కుమారుడు. ప్రస్తుతం బెంగళూరులో డేటా సైంటిస్ట్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఈ విజయంపై స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ భూక్యా మురళీ నాయక్, ఏఆర్‌డీఎస్‌పి విజయ ప్రతాప్, క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, ప్రముఖ పిల్లల వైద్యులు బొద్ద మధుసూదన్ రావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కోచ్ మెతుకు కుమార్, మైబాద్ ప్రాంత క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. అనేక సంస్థల ప్రతినిధులు సాయినాథ్ రెడ్డిని అభినందిస్తూ, మహబూబాబాద్ వాసి ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ టెక్నికల్ వింగులో ఈ స్థాయి గుర్తింపు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలి

## – మహబూబ్ అలీ

**అచ్చంపేట, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ – కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును తొలగించడం, మహాత్మా గాంధీ పేరును తీసివేయడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు. ప్రతి పల్లెల్లో ఉపాధి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదల నోట్లో మట్టి కొడుతున్నట్టే ఈ చర్య ఉందని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఉప్పు సత్యాగ్రహం, ధర్నాలు, రాస్తారోకోలు చేసి భారతదేశాన్ని కదిలించిన మహాత్మా గాంధీ పేరును తొలగించడం ప్రజాస్వామ్యానికి అవమానమని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీకి అధిక సంఖ్యలో ఎంపీలు ఉన్నందున ఇష్టానుసారంగా చట్టాలు తీసేయడం, కొత్త చట్టాలు తేవడం దేశాన్ని సర్వనాశనం చేస్తున్నదని ఆయన విమర్శించారు.



మహాత్మా గాంధీ వారసులు ఎక్కడ ఉన్నారు, ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మహాత్మా గాంధీ పేరు యథావిధిగా కొనసాగించే వరకు, ఉపాధి హామీ పథకం పేరును తొలగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మహబూబ్ అలీ స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ దుర్మార్గమైన ఆలోచనతో గాంధీ పేరును తొలగించడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఏఐసీసీ పిలుపు మేరకు డిసెంబర్ 22న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా జరిగినట్లు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ఐఎన్టీయూసీ ముందల ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చినా విజయవంతం చేస్తామని తెలిపారు. వంద రూపాయల, 500 రూపాయల నోట్లపై కూడా గాంధీ ఫోటో తొలగించే ప్రయత్నం జరుగుతోందని, గాంధీ కలలుగన్న ఆశయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బీజేపీ దిగివచ్చి గాంధీ పేరును పునరుద్ధరించేంతవరకు పోరాటం ఆగదని మహబూబ్ అలీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గౌస్ బాష, టౌన్ ఉపాధ్యక్షుడు మౌలానా, బల్మూరు మండల అధ్యక్షుడు చందు, నాయక్ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, రామ్ నాయక్, వెంకటేష్, రఘు, మహేష్, రాజు, స్వామి గౌడ్, రాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మాల్ (గోడకొండ్ల) సర్పంచ్ కాశగోని వెంకటయ్య పై దాడి సరైనది కాదు.

-సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.

**దేవరకొండ డిసెంబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి మండలం మాల్ గోడకొండ్ల వెంకటేశ్వర నగర్ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన కాశగోని వెంకటయ్య పై దాడి చేసిన అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చింతపల్లి మండలం గోడుకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన కాశ గోని వెంకటయ్య ప్రమాణ స్వీకారం చేసి మాల్ హైవే రోడ్డుపై పోలీస్ పర్మిషన్ తో విజయోత్సవ ర్యాలీ భారీ ఎత్తున జరుపుతుండగా అక్కడే ఫంక్షన్ హాల్ లో ఉన్నటువంటి ఒక పార్టీ




నాయకులు ర్యాలీలోకి రాళ్లు, సీసాలతో జనాలపై విసురుతూ అభ్యర్థి పైన కూడా విసరడం జరిగింది కొంతమందికి గాయాలు అయినాయి. టిడిపి,బిజెపి పార్టీల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా 800 పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన సర్పంచి పై దురుద్దేశంతో ఓర్వలేక భౌతిక దాడులు చేస్తూ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేక రాజకీయ పార్టీలు బీసీలను రాజకీయంగా ఎదగకుండా కొంతమంది వ్యక్తులను ప్రోత్సహించి భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ఈ విధంగా తిరిగి పునరావృతం అయితే సహించేది లేదు భౌతిక దాడులకు ప్రోత్సహించిన రాజకీయ పార్టీలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. పోలీసు వారు పరిశీలించి దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరల తిరిగి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ప్రశాంతమైనటువంటి వాతావరణం లో గ్రామపంచాయతీ ప్రజలు ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు,పెరికేటి శ్రీనివాస్ చారి,ఎండి అబ్దుల్ కలాం, రెడ్డి శంకర్,బొమ్మిడి వెంకటయ్య,శివ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# దయనీయ స్థితిలో పారా మెడికల్ విద్య


## బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో దెబ్బతింటున్న విద్యార్థుల కెరీర్

**భోపాల్ డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీజేపీ పాలిత మధ్య ప్రదేశ్‌లో పారామెడికల్ విద్య అక్రమాల పుట్టగా మారింది. ఎన్‌డీటీవీ కథనం ప్రకారం, ల్యాబ్ టెక్నీషియన్లు, రేడియాలజీ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లు వంటివారిని తయారు చేసి, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు వెన్నెముకను అందించవలసిన పారా మెడికల్ విద్యా రంగం దయనీయ స్థితిలో



ఉంది. తరగతి గదులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రయోగశాలలకు తాళాలు పడ్డాయి, పరీక్షల నిర్వహణ ఆలస్యమవుతున్నది. పాత తేదీలతో గుర్తింపునిస్తున్నారు, ఫలితాల ప్రకటన నిరవధిక వాయిదా వల్ల విద్యార్థుల జీవితాలు అనేక సంవత్సరాలు దెబ్బతింటున్నాయి., 2020 నుంచి ఈ పరిస్థితి కొనసాగుతున్నది. పరిస్థితి ఎంతగా క్షీణించిందంటే, 2025 బ్యాచ్ అడ్మిషన్లు ఇప్పటికీ పూర్తి కాలేదు. మధ్య ప్రదేశ్‌లో 243కుపైగా పారామెడికల్ ఇన్‌స్టిట్యూషన్లు పని చేస్తున్నాయి.

# జై భీమ్ ప్రజా చైతన్య సంఘం అద్వార్యాలో సర్పంచ్ కి సన్మానం



**దేవరకొండ డిసెంబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

నల్లగొండ జిల్లా డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామ సర్పంచ్ వర్కాల బాలనారాయణ ని మరియు 5వ వార్డు సభ్యురాలు బద్దెల బాలమ్మ వెంకటయ్య గార్లను జై భీమ్ ప్రజా చైతన్య సంఘం ఆధ్వర్యంలోశాలువాతో సన్మానించి అంబేద్కర్ ప్రతిమను బహుకరించనైనది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్దెల మహేందర్, ఇమ్మడి చెన్నయ్య,దొడ్డి ఆంజనేయులు,కిన్నెర బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల రాఘవేందర్‌కు ఘన సన్మానం



**కడ్తాల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కడ్తాల్ గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 4వ వార్డు సభ్యుడిగా ఎన్నికైన ఎర్రోళ్ల రాఘవేందర్‌ను నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కానుగుల లక్ష్మణ్, కానుగుల అంజయ్య, కానుగుల వెంకటేష్, కానుగుల మహేష్, కానుగుల శ్రీను, కానుగుల గోపాల్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు సిలివేరు మదవులు, హైతరాజు శివకుమార్, ఎర్రోళ్ల వెంకటేష్, క్యామ మహేష్, కావలి కుమార్, కానుగుల శంకరయ్య, కానుగుల మురళీ, కానుగుల గణేష్, మహేష్, కుమార్, వినోద్, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.నాయి బ్రాహ్మణ పెద్దలు, యువకులు, తుదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని రాఘవేందర్‌ను అభినందించారు.

## ఒడిశాలో 22 మంది నక్సల్స్ లొంగుబాటు




**కొత్తగూడెం ప్రగతి మైదాన్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో 22మంది నక్సలైట్లు మంగళవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. సరెండర్ అయిన వాళ్లలో డివిజనల్ కమిటీ మెంబర్ మైరి మడ్కాం (45), బామన్ మడ్కాం(27), దంతేవాడకు చెందిన ఒక దళ కమాండర్ తదితరులు ఉన్నారని పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. ఒడిశా డీజీపీ సమక్షంలో వారంతా లొంగిపోయారు. తొమ్మిది మారణాయుధాలు, 150 రౌండ్ల తుపాకీ బుల్లెట్స్, 20 కిలోల పేలుడు పదార్థాలు, 13 ఐఈడీలను ప్రభుత్వానికి స్వాధీనం చేశారు. లొంగుబాటుదారులకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఆఫర్ చేస్తున్న దానికంటే 10శాతం ఎక్కువ డబ్బు ఇస్తామని నవంబర్ లో ఒడిశా సర్కారు ప్రకటించింది

# తెలంగాణలో గెలిచిన బిసి అభ్యర్థులకు హైదరాబాదులో సన్మాన సభ ఏర్పాటు

**దేవరకొండ డిసెంబర్ 23.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**

తెలంగాణలో వడ్డెర కులానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీ నుండి ఇండిపెండెంట్గా నిలబడి గెలిచిన వడ్డెర 94 మంది సర్పంచులు గా 47 మంది ఉపసర్పంచులుగా 68 మంది వార్డు మెంబర్లుగా గెలుపొందిన అందరికీ శుభకాంక్షలు గెలిచిన గ్రామాలలో వడ్డెర కులస్తులందరూ ఒకతాటిపై నిర్ణయం తీసుకొని ఓట్లు వేసి గెలిపించిన అన్ని కులాల వాళ్లు కూడా ఓట్లు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ఒకరు ఇద్దరు తప్ప ఎవరు గెలవలేకపోయారు తెలంగాణ ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి ఆయిల్ మల్లు నా కులం చాలా దీనమైన స్థితిలో జీవిస్తున్నారు.వారికి ఏదో ఒక రూపకంగా సహాయం చేయాలి.వడ్డెర కులస్తులందరినీ ఒక తాటిపై తెచ్చి నెలకు మూడుసార్లు హైదరాబాదులో బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లో ఉన్న వడ్డెర కులస్తులందరినీ పిలిపించి మనమందరం ఒక తాటిపై నడుచుకోవాలి.మీకు ఏ కష్టం సుఖం వచ్చినా నేనున్నాను.అంటూ ధైర్యాన్ని నింపి తన సొంత ఖర్చులతో ట్రస్టు ఏర్పాటు చేసి వడ్డెర కులం వివిధ పరిస్థితుల్లో ఉన్నవారికి పెళ్లిళ్లకు కానీ మరియు దీనమైన స్థితిలో ఉన్న కొంతమంది చనిపోయిన ఎక్కడ జరిగిన తెలంగాణలో వెంటనే వారికి సహాయం చేస్తున్నటువంటి వ్యక్తి అలాగే గత




ఎనిమిది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో తిరిగి 21 జిల్లాలు జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ గ్రామ పట్టణ కమిటీలు పూర్తిచేసిన ఘనత ఆయిల్ మల్లు తన 45 సంవత్సరాల నుండి వడ్డెర కులస్తుల అందరిని మా యొక్క డిమాండ్స్ (1 )వడ్డెరలను బీసీ లో నుండి తీసివేసి ఎస్టీ జాబితాలో చేర్చాలి. ( 2 )వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ కు సరిపోను నిధులు కేటాయించాలి. ( 3) ఎస్సీ ఎస్టీ కులాల వారికి ప్రత్యేక గురుకులాలు ఉన్నాయి. అలాగే మా వడ్డెర కులానికి కూడా ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నపించాం. ఈరోజు వడ్డరులు ఇంతమంది గెలిచారంటే అన్ని జిల్లాలకు ఎలక్షన్ల టైంలో తిరిగి వారిని ఒక తాటిపై తెచ్చినందుకే ఇంతమంది సర్పంచులుగా ఉపసర్పంచ్లుగా వార్డ్ మెంబర్లుగా గెలుపొందడం జరిగినది. ఇది వాస్తవం దేవరకొండ నియోజకవర్గం లోని పీఏ పల్లి మండలం తిరుమలగిరి గ్రామపంచాయతీ వడ్డే గూడెం ఉపసర్పంచిగా,చింతపల్లి మండలం మదనాపురం సర్పంచ్ గా,పీఏ పల్లి మండలం అజ్మాపురం గ్రామంలో ఇద్దరు వార్డు మెంబర్లుగా, దిండి మండలం ఒకరు వార్డు మెంబర్ గా, చందంపేట మండలం ఒకరు వార్డు మెంబర్ గా వడ్డెర కులస్తులు ఈ నియోజకవర్గంలోని గెలిచారు.అలాగే తెలంగాణలో 94 మంది సర్పంచులు 47 మంది ఉప సర్పంచ్లు 68 మంది వార్డు సభ్యులుగా గెలుపొందడం చాలా సంతోషకరమైన విషయం ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈనెల 28,12,2025 నాడు 11 గంటలకు హైదరాబాద్ లో భాగ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గెలుపొందిన వడ్డెర కులస్తులు అందరికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిల్ మల్లు గారి అలాగే తెలంగాణ రాష్ట్రం గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు జరుగుచున్నది.కాబట్టి గెలుపొందిన వడ్డెర కులస్తులందరూ 11 గంటలకు చేరుకోవాలని నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ పిలుపునిచ్చారు

# సినీ రంగంలో అడుగుపెట్టిన ఆమనగల్ యువకుడు

## అసిస్టెంట్ డైరెక్టర్‌గా సాయి కిరణ్‌కు అరుదైన అవకాశం

**ఆమనగల్, డిసెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్‌కు చెందిన యువకుడు సాయి కిరణ్ నాగిల్ల (సాయి కిరణ్ మెహర) సినీ రంగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా అవకాశం దక్కించుకొని ఊరి పేరును వెలుగులోకి తీసుకొచ్చాడు. చిన్ననాటి నుంచే ఫోటోగ్రఫీపై ప్రత్యేక మక్కువ పెంచుకున్న ఆయన, కథారచన దర్శకత్వంపై ఆసక్తితో నిరంతరం సాధన చేస్తూ వచ్చాడు. ఈ క్రమంలో పలు షార్ట్ ఫిలిమ్స్‌ను రూపొందించి తన సృజనాత్మకతను చాటుకున్నాడు.సాయి కిరణ్ రూపొందించిన షార్ట్ ఫిలిమ్స్‌లో సామాజిక సమస్యలు, యువత ఆలోచనలను ప్రతిబింబించే కథనాలు ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇస్తూ రూపొందించిన ఆ చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. ఈ ప్రతిభకే గుర్తింపుగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తెరకెక్కిస్తున్న స్పిరిట్ చిత్రంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం లభించింది.ఈ సందర్భంగా సాయి కిరణ్






మాట్లాడుతూ, “సినిమా నా కల. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా సంపాదించిన అనుభవమే ఈ అవకాశానికి దారి తీసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి దర్శకుడిగా ఎదగాలన్నదే నా లక్ష్యం” అని అన్నారు.సాయి కిరణ్‌కు వచ్చిన ఈ అవకాశం ఆమనగల్ యువతకు ప్రేరణగా మారింది. స్థానికులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆయన విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, సినీ రంగంలో మరిన్ని మెట్లు ఎక్కి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి అన్ని రకాల ఆదుకుంటాం

## మొండి గౌరెల్లి సర్పంచి కొల్లం రమాదేవి మల్లారెడ్డి

**యాచారం. డిసెంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్ల గ్రామంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు సమయంలో బైక్ అదుపు తప్పిన ప్రమాదంలో మృతి చెందిన బండిమీద రాజు మృతదేహం పై సర్పంచి. ఉపసర్పంచి వార్డు సభ్యులు. పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బండిమీద రాజు కుటుంబాన్ని. అన్ని రకాల ఆదుకుంటామని. మొండి గౌరెల్లి సర్పంచి కొలను రమాదేవి మల్లారెడ్డిలు తెలిపారు. యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి. గ్రామంలో బైక్ పై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురైన బండిమీద రాజు (32) మృతి చెందడం ఎంతో బాధాకర విషయమని తెలిపారు. మృతునికి భార్య సునీత ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. వారికి గ్రామం తరపున స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సాయ సహకారాలతో మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సహాయ సహకారాలతో వారి కుటుంబానికి అనేక రకాలుగా ఆర్థిక సాయం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని రకాలుగా తోడు నీడగా



ఉంటూ గ్రామంలోని ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని అన్ని రంగాలలో లబ్ధి చేకూరే విధంగా సహాయం చేస్తానని తెలిపారు. రాజు మృతితో తమ కుటుంబం ఎంతో దుఃఖంలో ఉన్నారని వారి దుఃఖాన్ని ఎవరు తీర్చలేక పోతున్నామని తెలిపారు. ప్రభుత్వపరంగా రావలసిన బెనిఫిట్స్ అన్ని ఇప్పిచ్చే విధంగా సర్పంచిగా నా బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ మాదిగ. కొలను మల్లారెడ్డి. బుచ్చిరెడ్డి. ఎట్టి లక్ష్మయ్య. మరిపెల్లి మల్లేష్ యాదవ్. వ్యాస ముత్యాల్ రెడ్డి. బడే కృష్ణ. బడి శ్రీకాంత్. బాబు. బోరిగా మంగమ్మ యాదయ్య. బడే కుమార్. బుర్ర శంకరయ్య. గురక రవి. కొలను.జంగారెడ్డి.



మరిపెల్లి బాలరాజ్. బకరామకృష్ణయ్య. కట్టెల మహేందర్. గజల కృష్ణయ్య. మేకల బాలకృష్ణారెడ్డి. కట్టెల కృష్ణయ్య. నక్క బాలరాజ్ శ్రీనివాస్ యాదవ్.. మేతరి లక్ష్మయ్య. బండి యాదయ్య. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు